TIMES OF VARTHA (23-12-23)f_times of varha main (13-2).qxd 12/23/2023 6:51 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | శనివారం, 23 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 170 | పేజీలు 09 | వెల : 6/-

## పెండింగ్ చలాన్లపై రాయితీ ప్రకటన




**హైదరాబాద్,డిసెంబర్22 :** వాహనదారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్ చలాన్లపై రాయితీని ప్రకటించింది. టూవీలర్ పై 80 శాతం, ఫోర్ వీలర్స్, ఆటోల పై 60 శాతం, భారీ వాహనాలపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపింది. అలాగే, ఆర్టీసీ బస్సులు, తోపుడు బళ్లపై 90 శాతం రాయితీ ఇచ్చింది. ఈ నెల 30 నుంచి రాయితీ పొంద వచ్చు. రూ. 2 కోట్లకు పైగా పెండింగ్ చలాన్లు ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కల్పిం చాలని నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయంతో వాహన దారులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సులు, తోపుడు బండ్లపై 90 శాతం రాయితీ, టూ వీలర్స్‌పై 80 శాతం, ఆటోలు, ఫోర్ వీలర్‌పై 60 శాతం రాయితీ, భారీ వాహనాలపై 50శాతం రాయితీ కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## జంతర్‌మంతర్ వద్ద 'ఇండియా' కూటమి నిరసన

- ఎంపీల మూకుమ్మడి సస్పెన్షన్లపై ధర్నా
- ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్న నేతలు
- భద్రతా వైఫల్యంపై ప్రభుతంపై విమర్శలు
- భాజపా ఎంపీలు పారిపోయారు : రాహుల్ గాంధీ
- రాజ్యాంగ విధులను నిర్వర్తించడంలో వారు విఫలం
- ఎంపీల సస్పెన్షన్‌పై ఖర్గే తీవ్రవిమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్22 :** పార్లమెంటులోకి దుండగులు చొరబడిన ఘటనపై ప్రశ్నించిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులను పెద్ద సంఖ్యలో సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ.. 'ఇండియా' కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా శుక్రవారం దిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా విపక్ష నేతలు నిరసనలో పాల్గొన్నారు. సేవ్ డెమోక్రసీ పేరిట ఈ కార్యక్రమం చేపట్టారు. భద్రతా వైఫల్యంపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటన చేయాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. దాంతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నారంటూ సభాపతులు విపక్ష ఎంపీలపై వేటువేశారు. మొత్తం 146 మంది ఎంపీలు సస్పెండ్ అయ్యారు. ఈ మూకుమ్మడి సస్పెన్షన్లపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ క్రమంలోనే జంతర్‌మంతర్ వద్ద విపక్ష పార్టీలకు చెందిన నేతలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ సహా పలువురు నేతలు ఈ ఆందోళనలో భాగమయ్యారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఎక్కడా కూడా 146 మంది ఎంపీలు సస్పెండ్ అయిన పరిస్థితులు లేవు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజలు తెలుసుకోవాలి. దీనికి ఒక్కటే పరిష్కారం. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి, ఇండియా కూటమిని అధికారంలోకి తేవాలి' అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీమాట్లాడారు. ఈ సందర్భంగా లోక్‌సభలో చోటుచేసుకున్న భద్రతా వైఫల్యంపై ప్రభుత్వాన్ని విమర్శించారు. అలాగే ఆ ఘటన



జరిగిన వెంటనే భాజపా ఎంపీలు సభ నుంచి పారిపోయారని ఎద్దేవా చేశారు. కొందరు యువత పార్లమెంట్‌లో ప్రవేశించి, పొగ వెదజల్లారు. ఆ వెంటనే సభ నుంచి పలువురు భాజపా ఎంపీలు బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో భద్రతా వైఫల్యం ప్రధాన అంశం. అదే సమయంలో ఆ యువకులు అలా ఎందుకు నిరసన చేశారనేది మనం గమనించాల్సిన

మిగతా 9లో..

## డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం

- గతేడాదికన్నా 2శాతం పెరిగిన నేరాలు
- హత్యలు తగ్గినా..పెరిగిన స్థిరాస్థి కేసులు
- మహిళలపై పెరిగిన అఘాయిత్యాలు
- రాత్రి 1గంట వరకే న్యూఇయర్ వేడుకుల
- తాగి దొరికితే డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు
- పబ్బులకు తిరిగి అనుమతించే ప్రసక్తి లేదు
- నగర్ క్రైమ్‌పై వార్షిక నివేదిక విడుదల చేసిన సిపి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,డిసెంబ్22 :** 2022తో పోలిస్తే ఈ ఏడాది 2 శాతం నేరాలు పెరిగాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో జరిగిన నేరాలపై వార్షిక నివేదకను సిపి శ్రీనివాస రెడ్డి విడుదల చేశారు. స్థిరాస్తి నేరాలు మూడు శాతం పెరిగాయని, ఈ ఏడాదిలో మహిళలపై నేరాలు పెరిగాయని, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని, పొక్సో కేసులు 12 శాతానికి తగ్గాయని, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల కన్నా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు పెరిగాయని సిపి వెల్లడించారు. సైబర్ సెక్యూరిటీపై నిపుణులను పిలిచి అవగాహన కల్పించామని, ఈ ఏడాది అన్ని పండుగలు, ర్యాలీలు ప్రశాంతంగా నిర్వహించామన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించామని, ట్రాఫిక్‌లో కూడా త్వరలో మరికొన్ని పిఎస్‌లు వస్తాయని సిపి తెలియజేశారు. దేశంలో తొలిసారిగా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు చేసుకున్నామని, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో సదస్సులు నిర్వహించామని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ కమిషనరేట్‌లో నగర వార్షిక నేర నివేదికను సిపి విడుదల చేశారు. చాలాకాలం తర్వాత ఈ ఏడాది గణేశ్ నిమజ్జనోత్సవం, మిలాద్ ఉన్ నబీ ఒకేసారి రావడంతో మత పెద్దల సహకారంతో ప్రశాంతంగా నిర్వహించామని చెప్పారు.ఈ ఏడాదిలో మహిళలపై నేరాలు పెరిగాయని సిపి వివరించారు. మహిళలపై అత్యాచార కేసులు 2022లో 343 ఉంటే.. ఈ ఏడాది 403 నమోదయ్యాయన్నారు. సైబర్ నేరాలు 11 శాతం పెరిగాయన్నారు. గతేడాది సైబర్ నేరాల్లో రూ.82 కోట్ల మోసాలు జరిగితే, ఈసారి రూ.133 కోట్లను కేటుగాళ్లు

మిగతా 9లో..

## తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించేది లేదు

- తొమ్మిదిన్నరేళ్ల ప్రగతి ప్రస్థానం తెలంగాణ
- దేశ చరిత్రలోనే ఓ సువర్ణ అధ్యాయం
- మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు




**హైదరాబాద్,డిసెంబర్22 :** తొమ్మిదిన్నరేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానం.. దేశ చరిత్రలోనే ఓ సువర్ణ అధ్యాయమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాత్రి-పగలూ తేడా లేకుండా చెమటోడ్చి తెలంగాణను నిర్మించామని.. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదన్నారు. తెలంగాణను విఫల రాష్ట్రంగా చూపే ప్రయత్నం చేస్తూ, అగ్రగామి రాష్ట్రాన్ని అవమానిస్తే ఎట్టిపరిస్థితుల్లో ఊరుకోబోమని కేటీఆర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలనపై 'స్వేదపత్రం' పేరిట శనివారం తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు కేటీఆర్ తెలిపారు. గణాంకాలతో సహా.. వాస్తవ తెలంగాణ

మిగతా 9లో..

## ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

### ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని హోంగార్డుల వినతి





**హైదరాబాద్,డిసెంబ్22 :** ప్రజాభవన్‌లో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ప్రతి మంగళ, శుక్రవారం ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రజా సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించేందుకు తెలంగాణ సర్కార్ నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది. ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పింఛన్లు, ఇళ్లు, ఉద్యోగాలు ఇప్పించాలని పెద్ద ఎత్తున వచ్చిన జనాలు

మిగతా 9లో..

## 24న కలెక్టర్లతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం

- భూ రికార్డులతో ముడిపడిన సమస్యలపై చర్చించే అవకాశం
- కౌలు రైతుల గుర్తింపుపై సమగ్ర చర్చ!
- కొత్త రేషన్ కార్డులజారీ, మహాలక్ష్మిపైనా సమీక్ష!!



**హైదరాబాద్,డిసెంబర్22 :** రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 24న కీలక సమావేశం నిర్వహించనున్నారు. భూ రికార్డులతో ముడిపడిన సమస్యలు, కౌలు రైతుల గుర్తింపు, కొత్త రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి తదితర పథకాల అమలు ఇతర అంశాలపై కలెక్టర్లతో సీఎం చర్చించే అవకాశముంది. అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారమే సీఎం సమీక్ష నిర్వహించాల్సి ఉన్నప్పటికీ శాసనసభ సమావేశాల వల్ల వాయిదా పడింది. అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై తగిన సమాచారం సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రాలు, పట్టణాలకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టర్లు, అధికారులు

మిగతా 7లో..

## హైదరాబాద్ నీలోఫర్‌లో తొలి కరోనా కేసు

- 15 నెలల చిన్నారికి కరోనా పాజిటివ్
- ప్రత్యేకవార్డులో చికిత్స అందిస్తున్న వైద్యులు

**హైదరాబాద్,డిసెంబ్22 :** కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది. నీలోఫర్ ఆస్పత్రిలో తొలి కరోనా కేసు నమోదైంది. హైదరాబాద్ నాంపల్లిలోని నిలోఫర్ ఆస్పత్రిలో 15 నెలల చిన్నారికి కొవిడ్-19 సోకింది. నాంపల్లి ఆగాపుర ప్రాంతానికి చెందిన 15 నెలల పాప నాలుగైదు రోజులుగా తీవ్ర జ్వరం, ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో నిలోఫర్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ చికిత్స మొదలుపెట్టిన వైద్యులు.. అనుమానం వచ్చి కరోనా పరీక్ష చేయగా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి 'నీలోఫర్'లో బాలుడికి కొవిడ్ నిర్ధారణ అయ్యింది. అయితే బాలుడి బాలుడి ఆరోగ్యం స్థిరంగానే ఉందని హాస్పిటల్ సూపరింటెండెంట్ ఉషారాణి వెల్లడించారు. ఈనెల 18న న్యూమోనియాతో చిన్నారిని హాస్పిటల్‌లో చేర్పించారని, దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించాయని ఆమె వివరించారు. అన్ని న్యూమోనియో కేసులకు కరోనా టెస్టులు చేస్తుంటామని, అదేవిధంగా బాలుడికి కూడా నిర్వహించగా కొవిడ్ నిర్ధారణ అయ్యిందని చెప్పారు. బుధవారం శాంపుల్స్‌ను టెస్టింగ్‌కు పంపించగా గురువారం నిర్ణారణ అయ్యిందని వివరించారు. అయితే బాలుడి తల్లిదండ్రుల్లో కరోనా లక్షణాలులేవని పేర్కొన్నారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం మెరుగ్గా ఉందని.. వెంటిలేటర్‌పై నుంచి తొలగించి చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-12-2023


## జాతీయ గ్రామీణ విద్యార్థులచే అభివృద్ధి పనులను పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద



జుక్కల్ మండలంలోని దోస్పల్లి గ్రామములో గత వారం రోజులుగా వివిధ రాష్ట్రాలకు చెందిన, జాతీయ గ్రామీణ ఆభివృద్ధి విద్యనబ్యసిస్తున్న విద్యార్థులు, గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న ఆభివృద్ధి పనులను, క్షేత్ర స్థాయిలోకి వెల్లి ప్రజలతో మాట్లాడి అడిగి తెలుసు కున్నారు . ఈ సంధర్భంగా స్థానిక సర్పంచ్ సునితా పటేల్, జీపీ కార్యదర్శి జాదవ్ మనోహర్ తో కలిసి గ్రామములో తిరిగి ప్రజల జీవన విదానం , ఆర్థిక స్థితి గతులు, దైనందిక జీవితం, ఆరోగ్యం, విద్య, తో పాటు గ్రామపంచాయతి, పాఠశాల, అంగన్ వాడి కేంద్రం, ఆశా కార్యకర్తల సేవలు, చౌకధర దుకాణం, స్వయహాయక సంఘాల పనితీరు, వ్యవసాయం, ఉపాదీ వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో ఆంద్రప్రదేశ్, బీహర్, పశ్చిమ బెంగాల్, జారండ్ రాష్ట్రాలకు చెందిన ఏడు గురు విద్యార్థులు, హైద్రాబాద్ లోని జాతీయ గ్రామీణ ఆభివృద్ధి సంస్థ లో పీజీ మరియు డిప్లమా విద్యార్థులు పాల్గొన్నారు జీపీ కార్యదర్శి తెలిపారు. గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## సాధారణ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలను అందజేయాలి



జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం సాధారణ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు సమర్పించవలసిన ఖర్చుల వివరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. షెడ్యూల్లో ఒకటి నుంచి 11 లోపు పేర్కొన్న ఖర్చుల వివరాలు సరిచూసుకొని, సమగ్రంగా తెలియజేయాలని సూచించారు. రిజిస్టర్ ఉపయోగించి రోజువారి ఖర్చుల వివరాలు



తెలియజేయాలని కోరారు. అభ్యర్థులు ఖర్చుల వివరాలు గడువులోగా ఇవ్వకపోతే మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అవుతారని తెలిపారు. బ్యానర్స్, పోస్టర్స్, దినపత్రికలు, టీవీ ఛానల్ లో ఇచ్చిన యాడ్స్ వివరాలు, వాటికైనా ఖర్చుల వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రచారం కోసం రాజకీయ పార్టీ నుంచి వచ్చిన డబ్బుల వివరాలు, అభ్యర్థి తాను పెట్టిన ఖర్చు వివరాలు వంద రూపాయల నోటరీ సంతకంతో ఉన్న అఫిడవిట్ సమర్పించవలసి ఉంటుందని చెప్పారు. స్టార్ క్యాంపెనర్ సమావేశానికి వచ్చినప్పుడు అభ్యర్థులు ఎంతమంది ఉంటే వారి ఖాతాలో ఖర్చుల వివరాలు సమానంగా రాయవలసి ఉంటుందని చెప్పారు. లౌడ్ స్పీకర్స్, కటౌట్స్, ఫర్నిచర్ కు చేసిన ఖర్చుల వివరాలు తెలియజేయాలని చెప్పారు. ప్రచారం, ప్రకటనలు, వాహనాల ఖర్చు, ప్రచార సభల ఖర్చుల బిల్లులు చూపించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. జనవరి రెండులోగా అభ్యర్థులు బిల్లుల వివరాలు పూర్తిగా అందజేయాలని చెప్పారు. అభ్యర్థుల ఖర్చులు సమర్పించడానికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. సరియైన వివరాలు ఇవ్వని అభ్యర్థులకు ఈసీఐ నోటీసులను ఇస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల ఖర్చుల నోడల్ అధికారి కిషన్, ఎన్నికల విభాగం అధికారి అనిల్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బిబిపేట/కామారెడ్డి

జిల్లాలోని బిబిపేట మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా ఏర్పాటు చేశారు. గణిత శాస్త్రంలోని గమ్మతి అంకెల లెక్క సంఖ్యా పరిమాణాలు, ఎక్కాల లెక్కల ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు ఏర్పాటు చేసిన అంకెల్లోని గమ్మతి సంఖ్యా శాస్త్రాల చిత్రలేఖనం, ఇతర పరికరాల సంఖ్య సూచికల పట్టికలను విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్, గణిత శాస్త్ర అధ్యాపకులు గంగాధర్, ధర్మపురి, నవీన్, రాజు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు..

## రైతులకు బ్యాంకర్లు రుణాలు విరివిగా అందించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



రైతులకు బ్యాంకర్లు రుణాలు విరివిగా అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పాడి, మత్స్య పరిశ్రమలకు ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకొని లబ్ధిదారులకు రుణాలు అందించాలని సూచించారు. అర్హత గల రైతులకు పంట రుణాలు అందించాలని కోరారు. మున్సిపాలిటీలలో అర్హులైన వీధి వ్యాపారులకు లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలన్నారు. సక్రమంగా రుణాలు చెల్లించిన స్వయం సహాయక సంఘాలకు రెట్టింపు రుణాలు ఇవ్వాలన్నారు. ఎన్పీఏ బకాయిలు వసూలు చేపట్టాలని పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన పెంపొందించాలని తెలిపారు. అర్హత గల వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. సమావేశంలో వివిధ బ్యాంకుల ఋణ వితరణ, పనితీరుపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో కెనరా బ్యాంక్ రీజినల్ హెడ్ శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్, ఎల్ డి ఎం సుదీర్ భార్గవ్, డిఆర్డిఓ సాయన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి, ఎస్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం బాన్సువాడ ఉన్నతపాఠశాల లో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఈ జాతీయ గణిత దినోత్సవాన్ని 2012 వ సంవత్సరం నుండి భారత ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తూ వస్తుంది. రామానుజన్ సంఖ్య 1729 ఆకారంలో విద్యార్థులు ఉండడం చాలా ఆకర్షణీయంగా అనిపించింది. ఈ కార్యక్రమంలో ఆచార్య బృందం, పోషకులు, పాల్గొనడం జరిగింది.

### ఆక్స్ఫర్డ్ పాఠశాల ఆవరణలో ఘనంగా గణిత దినోత్సవం..

బాన్సువాడ పట్టణంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన గణిత బోధన ఉపకరణాలను ఆయన తిలకించారు.అనంతరం మాట్లాడుతూ ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త రామానుజన్ జన్మదినం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు.నిత్య జీవితం లో గణితానికి అత్యధిక ప్రాముఖ్యత ఉందని ఆయన అన్నారు. చిన్నారులు తయారుచేసిన గణిత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య నరేష్, ఉపాధ్యాయులు సవితా, పద్మ, సౌభాగ్య,రేఖ, వీణ, సునీత, తదితరులు, పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో వైద్య పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

గాంధారి మండలంలోని బూర్గుల్ గ్రామంలో శుక్రవారం వికసిత్ భారత సంకల్ప యాత్రలో భాగంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమున్నవారికి మందులు పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించేందుకే భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివాజీ రావు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ బిక్షపతి, ఆశ వర్కర్ లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం..





జిల్లా కలెక్టర్ శశాంక.

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ డిఆర్డిఏ పిడి సన్యాసయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యాన్ని పరిశీలించారు నిర్వాహకులతో కొనుగోళ్ల తీరును, మాయిచ్చరైజ్ ను పరిశీలిస్తూ...ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త రాదన్నారు. గన్ని బ్యాగుల వివరాలు ఆడిగితెలుసుకున్నారు. అనంతరం ధాన్యం కొనుగోళ్ల తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు స్పందిస్తూ ... ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరు బాగున్నదని, మార్కెట్ లో ధాన్యంకు మంచి ధర పలకడంతో రైతులు మార్కెట్ వైపే మొగ్గు చూపుతున్నారని, దాంతో మద్దతు ధరకంటే అధిక లాభాలు పొందుతున్నారని కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా టోకెన్లు జారీ చేస్తూ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని టాబ్ లో నమోదు చేస్తూ అదేరోజు రవాణాకు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి రాగానే మాయిశ్చర్ శాతాన్ని పరిశీలించి రైతులకు తెలియజేస్తూ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా కొనుగోలు చేసిన ధాన్యంలో శాంపిల్స్ ని సేకరించి భద్రపరచాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో వినియోగించే సామాగ్రిని మాయిచ్చర్ మీటర్లు వేయింగ్ మిషన్లు, టార్పాలిన్ లు, గన్ని బ్యాగులు అదనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లో నిలువ చేయరాదని అదే రోజు రవాణ చేపట్టాలని మిల్లర్సుకు ముందుగా సమాచారం అందించాలన్నారు. రైతులకు త్రాగునీరు సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, డి.పి.ఎం.నళిని, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటకు నీరు విడుదల

### కార్యక్రమానికి హాజరు కాని ప్రజా ప్రతినిధులు



టైమ్స్ ఆఫ్ వార్త - బీబీపేట్/ కామారెడ్డి

జిల్లాలోని పెద్ద చెరువులలో ఒకటైన బీబీపేట్ పెద్ద చెరువు ద్వారా ప్రస్తుత యాసంగి పంట కోసం శుక్రవారం స్థానిక ఎంపీపీ పసులాది బాలమని చెరువు తూములు ఎత్తి నీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి నీటి పారుదల శాఖ అధికారులు మాత్రమే హాజరయ్యారు. ప్రస్తుతం 1800 ఎకరాల సాగుకోసం నీరు అందుబాటులో ఉందని,1400 ఎకరాలకు నీరు ఇవ్వడానికి సిద్ధమైనట్లు అధికారులు వివరించారు. మండలంలో ఏ చిన్న కార్యక్రమమైనా గతంలో ఎంతో ఆర్భాటంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలు నిర్వహించే వారు. ప్రస్తుతం మండలంలోని సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నీటి విడుదల కార్యక్రమానికి గైరాజరు కావడం పట్ల పలువురు రాజకీయ నాయకులు విమర్శించారు. నీటి విడుదల కార్యక్రమం ఏర్పాటు చేయడానికి ఈ సారి నాయకులు, సర్పంచులు, విముఖత వ్యక్తం చేయడం పట్ల పలువురు పల రకాలుగా చర్చిస్తున్నారు. స్థానిక ఎంపీపీ పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులకు సమాచారం ఇచ్చినా స్పందన కరువైందని వాపోతున్నారు. కేవలం అధికారుల సమక్షంలో మాత్రమే ఎంపీపీ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల భిన్న స్వరాలు వినిపించాయి. సర్పంచుల పదవీ కాలం ముగుస్తుండడం వలన గత ఎన్నికల్లో బారాస పార్టీ నాయకుల ఓటమి కారణంగానే పలువురు హాజరు కాకపోవడానికి కారణమని పలువురు విశ్లేషిస్తున్నారు.

## విద్యార్థులకు ఫిజియోథెరపీ శిబిరం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ భవిత కేంద్రంలో ప్రతి గురువారం ఉచిత ఫిజియోథెరపీ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది. ప్రత్యేక ఉపాధ్యాయులు( ఐఈఆర్పి ఎస్ ) వసంత్ కుమార్, వెంకట పద్మ భవిత కేంద్రంలో ఉచిత ఫిజియోథెరపి క్యాంప్ నిర్వహించారు. దీనికి ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ గంగాధర్ వచ్చి పిల్లలతో ఫిజియోథెరపీ చేయించి వారి తల్లిదండ్రులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.బాన్సువాడ మండలంలోని 18 సంవత్సరాల లోపు గలవారు ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును వినియోగించుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు, ఎం ఆర్ సి కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శనివారం,
23-12-2023



# 'పది' పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి

**విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉద్బోధ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉద్బోధించారు. ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో, వారు ఆకళింపు చేసుకునేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, ఉన్నతి లక్ష్య, తదితర అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ హెచ్.ఎంలు, మండల నోడల్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. టెన్త్ విద్యార్థులు తమ సామర్థ్యాలను మెరుగుపర్చుకునేలా ప్రతి విద్యార్థి వారీగా చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఫలితాలలో జిల్లాను ముందంజలో నిలుపాలన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ, అలాంటి వారిపట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ముఖ్యంగా ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాలను గమనిస్తూ, ప్రతిఒక్కరు వార్షిక పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొని అత్యుత్తమ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని, ఈ మేరకు ఎం.ఈ.ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టి పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ హితవు పలికారు. వార్షిక పరీక్షలకు మరో మూడు నెలల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ నాణ్యమైన విద్యను బోధించేలా చొరవ చూపాలన్నారు. విద్యార్థుల కాపీయింగ్ వంటి వాటిపై ఆధార పడకుండా, తమ స్వశక్తితో పరీక్షలు రాసి ఉత్తమ మార్కులు సాధించేలా వారిని సన్నద్ధం చేయాలన్నారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందిస్తే, వారు ఉన్నత విద్యను అభ్యసించేందుకు దోహదపడుతుందన్నారు. కాగా, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం కలుషితం కాకుండా పకడ్బంది పర్యవేక్షణ జరపాలని, నిర్దేశిత మెనూ ప్రకారంగా పోషక విలువలు, నాణ్యతతో కూడిన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ ఒక్క పాఠశాలలోనూ మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థుల అస్వస్థతకు గురైన సంఘటనలు చోటుచేసుకోకుండా ఈ పథకాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని హితవు పలికారు. పాఠశాలల్లో నీటి వసతి, విద్యుత్ వంటి వసతులు కొరవడితే, వెంటనే తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్.వీ.దుర్గాప్రసాద్, జీసీడీఓ వనిత, ఏ.సీ.ఈ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారంలో జూదం జోరు..

**అభరణాలు తాకట్టు పెట్టు పేకాటకు జై కొట్టు..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురులాబాద్ మండల కేంద్రంలోని మైలారం లోగల అడవి ప్రాంతంలోనీ పంట పొలాల్లో కొందరు జూదం నిర్వహిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. మైలారం అడవి ప్రాంతంలో జరుగుతున్న జూదాన్ని ఆడడానికి ప్రజలు దూర ప్రాంతాల నుండి తరలివస్తున్నారట. జూదం మత్తులో మునిగి తమ దగ్గర ఉన్న ద్విచక్రపు వాహనాలను తాకట్టు పెట్టి, ఇంట్లో ఉన్న అభరణాలను సైతం తాకట్టు పెట్టి పేకాట ఆడడానికి మైలారం గ్రామానికి కొందరు వస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. మరి మైలారం గ్రామంలో పేకాట ఆడిపిస్తున్నది ఎవరు అసలు ఇంత జరుగుతున్న సంబంధిత శాఖకు ఈ విషయం తెలియలేదా జూదం ఆడుతున్నది వాస్తవమేన అనే ప్రశ్నలు పుకార్లుగా వినబడుతున్నాయి. ఒకవేళ మైలారం గ్రామంలోని అడవి ప్రాంతాల్లో పేకాట నడుస్తున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత అధికారులు వాళ్లపై ఉక్కు పాదం మోపుతారా లేదా వేచి చూడాల్సి ఉంది.

## డిగ్రీ కామర్స్ గెస్ట్ లెక్చరర్ పోస్ట్‌కు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్, కామారెడ్డి నందు కామర్స్ సబ్జెక్టు బోధించుటకు దరఖాస్తు చేసుకున్న ,అర్హత కలిగిన, ఆసక్తిగల మహిళా అభ్యర్థులు శనివారం రోజున కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూ డెమోకు సంబంధిత సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి .రాధిక తెలిపారు.

## ఆంజనేయ స్వామి మందిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం రుద్రూరు మండలం రాణంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి మందిరం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి, అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ సమాజంలో భక్తి పెరిగితే దుర్మార్గం, దోపిడీ పోతుంది. మానవత్వం పెరుగుతుంది. బాన్సువాడ నియోజకవర్గాన్ని భక్తివాడగా మార్చడానికి ప్రతి గ్రామంలో, తాండాలో దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశాను.గత పది సంవత్సరాలలో బాన్సువాడ నియోజకవర్గంలో దేవాల యాలు, సన్నిధానాల నిర్మాణానికి మొత్తం రూ. 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశాను.ప్రజలు అడిగిన నిధుల కంటే ఎక్కువ మొత్తం మంజూరు చేశాను. గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన రూ. 500 కోట్ల ప్రత్యేక నిధులతో నియోజకవర్గంలో ప్రజలు అడిగిన అన్ని పనులను కాదనకుండా ఇచ్చాను.బహుశా బాన్సువాడ నియోజకవర్గంలో జరిగినంత అభివృద్ధి పనులు రాష్ట్రంలో ఎక్కడా జరగలేదు.కొన్ని వేల కోట్ల రూపాయలతో ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన రోడ్లు, విద్యాలయాలు, సామాజిక భవనాలు, త్రాగునీరు, దేవాలయాలు, మౌళిక వసతులు ఇలా అన్ని కూడా కల్పించాను. గత శాసనసభ ఎన్నికలలో విజయం సాధించినా అనుకున్నంత మెజారిటీ రాలేదు.ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసినా భారీ మెజారిటీ రాలేదని కొంత బాధ పడ్డాను.కోట్ల రూపాయలతో రోడ్లు వేయించాను. కేజ్ వీల్స్ తిరగడంతో రోడ్లు పాడవుతున్నాయి. దయచేసి రోడ్లపై కేజ్ వీల్స్ తిప్పవద్దు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోండి అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల వ్యయ రిజిస్టర్లను ఫలితాలు ప్రకటించిన 30 రోజులలో సమర్పించాలి

**జిల్లా సహకార అధికారిణి, అసెంబ్లీ ఎన్నికల జిల్లా వ్యయ నోడల్ అధికారిణి విజయకుమారి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల ప్రకారము ఎన్నికల వ్యయ ఖాతాల రీక్యాన్సిలేషన్ గురించి అవగాహనా కార్యక్రమమును ఎన్నికల వ్యయనోడల్ అధికారిణి విజయకుమారి నిర్వహించారు. అభ్యర్థులు ఎన్నికల వ్యయ రిజిస్టర్లను ఫలితాలు ప్రకటించిన 30 రోజులలో సమర్పించాలని జిల్లా సహకార అధికారిణి, అసెంబ్లీ ఎన్నికల జిల్లా వ్యయ నోడల్ అధికారిణి విజయకుమారి అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులతో జిల్లా సహకార అధికారిణి ఎన్నికల వ్యయ వివరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల వ్యయ వివరాలను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సకాలంలో సమర్పించాలని అన్నారు. ఎన్నికల అభ్యర్థుల బ్యాంకు ఖాతా స్టేట్మెంట్ మేనేజర్ సర్టిపై చేసి, అభ్యర్థి సంతకం చేయాలని , వోచర్ల పై తప్పనిసరిగా పోటి చేసిన అభ్యర్థి లేదా వారి ఏజెంట్ సంతకం చేయాల్సి ఉంటుందని, ఎన్నికల ఖర్చుల వివరాలు నమోదు చేసిన ఏ, బి, సి రిజిస్టర్లలో ప్రతి పేజీపై తప్పనిసరిగా అభ్యర్థి సంతకం ఉండాలని అన్నారు. డిసెంబర్ 29న అబ్సర్వర్ సమక్షం లో అభ్యర్థి ఖర్చుల వివరాలు రీకన్సిలేషన్ ఉంటుందని, దీనికి పూర్తి వివరాలతో అభ్యర్థుల ప్రతినిధులు హాజరుకావాలని, రీకన్సిలేషన్ పై అభ్యంతరాలను రాత పూర్వకంగా అందించాలని ఆమె తెలిపారు. జనవరి 2 లోపు పూర్తిస్థాయిలో అభ్యర్థులు ఎన్నికల ఖర్చు వివరాలు మరియు అఫిడవిట్ ను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆడిట్ ఉప సంచాలకులు హుస్సేన్ నాయక్, అసిస్టెంట్ ఎక్స్ పెండిచరు అబ్సర్వర్లు, అకౌంట్స్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే ప్రభుత్వం తరపున ఉచిత దుస్తుల పంపిణీ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని మీనా గార్డెన్ ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యం లో క్రైస్తవ సోదర, సోదరీమణులకు, ఉచితంగా దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు బాన్సువాడ తహసీల్దార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలోని క్రైస్తవ సోదర, సోదరీమణులతో పాటు సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, అందరూ సకాలంలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడు పలు ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని పలు ఆలయాలు ఉత్తర ద్వార దర్శనానికి ముస్తాబయ్యాయి.ఈమేరకు సారంగాపూర్ ఎన్సిఎస్ఎఫ్ చక్కెర ఫ్యాక్టరీలోని శ్రీ కోదండ రామాలయం,జానకంపేట్ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కుర్నాపల్లిలోని ఉమామహేశ్వరాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.నేడు ఉదయం 5గంటల నుండి ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని వారు పేర్కొన్నారు. అనంతరం పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించనునట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రీజినల్ మేనేజర్ కు ఖమ్మం రీజియన్ అద్దె బస్సుల యాజమాన్యం సంఘం ఆధ్వర్యంలో వినతి

టైమ్స్ ఆఫ్ వార్త -ఖమ్మం



ఖమ్మం నగరంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో రీజినల్ మేనేజర్ సిహెచ్ వెంకన్న కు ఖమ్మం రీజియన్ అద్దె బస్సుల యాజమాన్యం సంఘం తరపున వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు నకరికంటి సత్యబాబు , ప్రదానకార్యదర్శి పి రవి , భద్రాద్రి కోత్తగూడేం జిల్లా అధ్యక్షులు చంద్ర రామకృష్ణ లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం వలన అద్దె బస్సులకు నష్టం జరుగుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం రాకముందు బస్సులో 50 నుంచి 60 మంది కెపాసిటీలతో నడిచేవని ఈ పథకం ద్వారా కెపాసిటీ మించి జనం ప్రయాణం చేస్తున్నారని , ప్రయాణికుల వింత ప్రవర్తన వలన డ్రైవర్ తో గొడవలు జరుగుతున్నాయని వాపోయారు. డిసిల్ రోజుకి భస్కి ఓక్కిటికి 800 నుండి 1000 రూపాయలు తేడా వస్తుందని , ఇన్సురేన్సు ప్రయాణికులతో పాటు బస్సు కూడా వచ్చేవిదంగా చేయాలని వారు కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో బస్సులు నడపాలంటే అంతకుముందు ఉన్న ఖర్చు కంటే మూడు నుంచి నాలుగు రెట్లు అధికముగా పెరిగినవని , కావున ఆర్టీసీ వారు మాకు చెల్లించే అద్దె ను కనీసం కిలోమీటర్ కి రెండు రూపాయలు పెంచితేనే కానీ మేము బస్సులు నడుపుకోలేమని, ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తామని , కావున పై విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని తగిన న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు , ఖమ్మం డిపో ఇన్చార్జి నరేందర్ , రాంబాబు , మదిర డిపో ఏవి రావు మరియు 6 డిపోల యజమానులు పాల్గొన్నారు .

## లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



లే-అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశం నిర్వహించి, ఖమ్మం నగరపాలక సంస్థ, వైరా, మధిర, సత్తుపల్లి మునిసిపాలిటీలు, సుడా పరిధిలో లే-అవుట్ల ఆమోదం కొరకై అందిన (23) దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవెన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమర్పించిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి, స్థల పరిశీలన చేసిన మీదట 21 రోజుల లోపు అనుమతులను జారీచేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాధీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్టబద్ధంగా సమగ్ర ప్రణాళికబద్ధంగా ల్యాండ్ డెవలప్మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిపిఓ హరికిషన్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, సత్తుపల్లి, మధిర, వైరా మున్సిపల్ కమీషనర్లు సుజాత, రమాదేవి, కరుణాకర్ రెడ్డి, తహశీల్దార్లు, ఇర్రిగేషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

**జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి సునీల్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



యువత అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి సునీల్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా క్రీడల, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలను క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాకు చెందిన యువ కళాకారులకు సామూహిక ప్రదర్శనలు జానపద నృత్యం (సమూహం), జానపద నృత్యం (సోలో), జానపద గేయాలు (సమూహం), జానపద గేయాలు (సోలో), వ్యక్తిగత ప్రదర్శనలు వ్యాస రచన, పోస్టర్ తయారీ, ప్రకృత్వ పోటీ, ఫోటోగ్రఫీ లలో పోటీలు నిర్వహించడం జరిగిందని, విజేతగా నిలిచి ప్రథమ స్థానం పొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. యువజనులు కళారంగంలో రాణించి ప్రజలను చైతన్యపరుస్తూ జిల్లాను అన్ని రంగాలలో ముందంజలో ఉంచేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చేపడుతున్న అనేక కార్యక్రమాలు, పథకాలను గ్రామీణ స్థాయి నుండి అర్హత గల వారు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని సాధించేలా తోటి యువజనులను ప్రోత్సహించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకువచ్చేలా కళారంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల అధ్యక్షులు ఉమాశంకర్, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, డిఆర్ఎస్ అకాడెమీ చైర్మన్ సతీష్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు సుధీర్, అథ్లెటిక్, వాలీబాల్, టిటి కోచ్ లు గౌస్, అక్బర్, మూర్తి, అధికారులు, యువజన కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## డీలర్ షాప్ స్థానికంగా ఏర్పాటు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

నెహ్రూ నగర్ గ్రామంలో రేషన్ డీలర్ షాప్ స్థానికంగా ఏర్పాటు చేయాలని నెహ్రూ నగర్ గ్రామ యువకులు బాలు. గైక్వాడ్ అప్పారావు. ధనరాజ్. రవికుమర్. అంకుల్ జాబడే. వినోద్ . మండల డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ వినతి పత్రం అందజేశారు

## 24న జిల్లా స్థాయి విలు విద్య క్రీడాకారుల ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఈనెల 24న జిల్లా స్థాయి విలువిద్య క్రీడాకారుల ఎంపిక దోమకొండలోని గడికోటలో ఉంటుందని నిజామాబాద్ జిల్లా విలువిద్య క్రీడాకారుల సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహారెడ్డి ఓప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయి విలువిద్య క్రీడాకారుల 40వ సబ్ జూనియర్ ఎంపిక కొనసాగనుందని, దీనికోసం ఆసక్తి గల ఆర్చరీ క్రీడాకారులు తమవెంట ఒరిజినల్ ఆధార్ కార్డ్,బోనాఫైడ్, ఒక ఫోటోను వెంటతీసుకురావాలని,ఈనెల 24 ఆదివారం ఉదయం9గంటలకు దోమకొండలోని గడికోటలో హాజరు కావాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-12-2023


# ఐక్యత మహాసభను జయప్రదం చేయండి

## బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం ముందడుగు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పిపిసిపిఐఎంఎల్, సిపిఐ ఎంఎల్ రివల్యూషనరి ఇన్సియేటివ్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా 3 పార్టీల విలీనం సందర్భంగా 2024 మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే "ఐక్యతా మహాసభ" జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని గాయత్రీ నగర్, వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా వచ్చిన ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ... భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నదన్నారు. మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేకపోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారీ విధానం విసిరే సవాళ్లను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆ కృషి కొనసాగింపే మూడు పార్టీల ఐక్యత అని అన్నారు. 14 రాష్ట్రాలలో, వివిధ స్థాయిలలో పనిచేసే మూడు పార్టీలు కలిసి చర్చించుకుని ఒక అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయిం చుకున్నాయన్నారన్నారు. 2024 మార్చ్ 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో ఐక్యతా మహాసభ ఉంటుందన్నారు. దేశంలో బలమైన విప్లవ కమ్యూని స్టు పార్టీ నిర్మాణానికి ఈ ఐక్యత సభ ఒక ముందడుగుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రామచందర్, కే. రమ, వి. ప్రభాకర్ మాట్లాడారు. రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఎం. నరేందర్, పి. రామకృష్ణ, డివిజన్ కార్యదర్శులు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయ కులు ఎం. ముత్తెన్న, కే. గంగాధర్, బి. మల్లేష్, సాయగౌడ్, సురేష్, వివిధ ప్రజాసంఘాల బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## బిల్లు కోసం ఏపివో లక్ష లంచం డిమాండ్..

### కాంట్రాక్టర్ ఆత్మహత్య యత్నం...



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఇంకుడు గుంతల బిల్లు చేయమంటే స్థానిక ఎపివో లక్ష రూపాయల లంచం అడుగుతున్నాడని,ఇవ్వనందుకు మూడు సంవత్సరాలు గా ఇబ్బందులకు గురిచేస్తు న్నాడని ఓకాంట్రాక్టర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీడీఓకార్యాలయం ముందు పురుగుల మందుతో ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన నవీపేట్ మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకొంది.. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నవీపేట్ మండలం కోస్లి గ్రామపంచాయతీ పరిధిలో 160 ఇంకుడు గుంతలను 2020-21లో కాంట్రాక్టర్ శైలేందర్ నిర్మించగా వాటికి సంబంధించిన బిల్ మొత్తం రూ.6,30,000 రావాల్సి ఉందని, అందులో మండల ఉపాధి హామీ ఏపివో రూ.2లక్షల10వేల బిల్లు చేసి 20 వేలు లంచం తీసుకున్నాడని కాంట్రాక్టర్ తెలిపారు. మిగతా 4లక్షల 20వేల బిల్లు చేసేందుకు లక్ష రూపాయలు డిమాండ్ చేస్తూ చెల్లించని యెడల బిల్లు చేయనని గత రెండు సంవత్సరాల నుంచి బిల్లు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని కాంట్రాక్టర్ శైలేందర్ ఆరోపించారు.కాంట్రాక్టర్ శైలేందర్ తో పాటు కుటుంబ సభ్యుల ఆత్మహత్యయత్నాన్ని స్థానికులు నిలువరించారు.దీనిపై పూర్తిస్థాయి విచారణ కొనసాగించి ఉన్నత అధికారులకు తెలుపుతామని స్థానిక ఎంపీడీవో సాజీద్ అలీ తెలిపారు.



## వందనంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



వందనం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం మొదటి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమైనది. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటలకు కొదుమూరు గ్రామంలో జరిగినది .ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్గా మండల ఎండిఓ గారు హాజరైనారు .ఈ కార్యక్రమంలో వివిధ శాఖల వారు హాజరైనారు .ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ నుండి మండల వైద్యాధికారి ఎండి అల్తాఫ్ హాజరై ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మన మండలంలో ఉన్న ప్రతి ఒక వ్యక్తి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పి ఎం జె ఏ వై అనగా ప్రతి వ్యక్తి అబా కార్డ్ చేయించుకొనవలెను. ఈ కార్డు వ్యక్తిగత ఆధార్ కార్డు తీసుకొనిపోతే నమోదు చేసుకోగలరు . ఈ కార్డు యొక్క ఉద్దేశం ఏమిటంటే ఈ స్కీం కింద చేయించుకున్నట్లయితే కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల ఇన్సూరెన్స్ కేంద్ర ప్రభుత్వం కింద అన్ని ఆసుపత్రుల్లో చూంచుకోవడానికి పనికి వస్తుందని తెలియజేసినారు. అదేవిధంగా షుగర్ బీపీ, క్షయ సంబంధించిన పరీక్షలు అనగా తెమడ పరీక్ష నిర్వహించి తగిన చికిత్స చేయనైనది .ఈ కార్యక్రమంలో పల్లె దవకాన డాక్టర్ తబుసం మరియు వెంకటేశ్వర్లు,మండల విస్తరణాధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, సూపర్వైజర్లు వేమిశెట్టి కృష్ణారావు ,పండరీబాయి, రేచల్ రాణి, వీరేందర్, సిస్టర్స్ ఝాన్సీ, పద్మావతి, జయమ్మ, ఆశాలు రాంబాయి ,వరమ్మ, రాణ రత్నకుమారి ,నిర్మల పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యుల మూకుమ్మడి సస్పెన్షన్

# మోదీ నిరంకుశ వైఖరికి పరాకాష్ట..

### పార్లమెంటులోకి అగంతకుల చొరబాటును నిరోధించలేని అసమర్థ మోదీ ప్రభుత్వం..

### దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సస్పెండ్ చేయడం దారుణం..

### కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



141 మంది విపక్ష పార్లమెంటు సభ్యులను నిరంకుశంగా సస్పెండ్ చేసినందుకు నిరసనగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో పలు రాష్ట్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆ నిరసన కార్యక్రమాలలో భాగంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బండి రమేష్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్లమెంటులోకి అగంతకుల చొరబాటును నిరోధించలేని అసమర్థ మోదీ ప్రభుత్వం తన భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి చేసిన ప్రయత్నమే పార్లమెంటు సభ్యుల ముకుమ్మడి సస్పెన్షన్ అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వ పోకడలు పనికిరావని ఇంత గొప్పలు చెప్పుకునే మోదీ సారధ్యంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకే రక్షణ లేకుండా చేసిందని ,దానిపై కనీసం ప్రభుత్వం ఒక ప్రకటన కూడా పార్లమెంటులో చేయలేదని, దేశ హెూం మంత్రి కానీ, ప్రధానమంత్రి కానీ పార్లమెంటులో ఈ సంఘటనపై ప్రకటన చేయాలనే డిమాండ్ తో విపక్ష సభ్యులు పార్లమెంటులో నిరసనలు చేపట్టారని , వారికి సమాధానం చెప్పకుండా సభ్యులను దేశ చరిత్రలో ఎప్పుడూ కూడా లేని విధంగా సస్పెండ్ చేయడం దారుణమని, దానికి మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## అర్హులందరు ఓటరుగా పేర్లు నమోదు చేసుకునేలా చొరవ చూపాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



అర్హులైన వారందరు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకుని పక్కాగా ఓటరు జాబితా రూపకల్పన కోసం తోడ్పాటును అందించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమై ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారందరు ఓటర్లుగా పేరు నమోదు చేసుకునేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. జనవరి 6న డ్రాఫ్ట్ రోల్ పబ్లిష్ అవుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు దీనిని క్షుణ్ణంగా పరిశీలించి, జాబితాలో ఎలాంటి తప్పులు ఉన్నా తమ దృష్టికి తేవాలని సూచించారు. ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఉంటే ప్రజలు సైతం ఫారం-8 ద్వారా బూత్ లెవెల్ అధికారికి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. మృతిచెందిన వ్యక్తుల పేర్లు ఓటరు జాబితాలో ఉంటే, వారి కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకొని వాటిని తొలగించాలని చెప్పారు. రెండు చోట్ల ఒక వ్యక్తికి ఓటు ఉంటే వాటిలో ఒక దానిని తొలగించుకునే విధంగా చూడాలన్నారు. డ్రాఫ్ట్ రోల్ పై జనవరి 22 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, వాటిని పరిష్కరించిన మీదట 2024 ఫిబ్రవరి 08 న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. కాగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ కోసం రూపొందించిన ప్రతిపాదనల గురించి కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మూడు కిలోమీటర్ల దూరం ఉన్నట్లయితే, అలాంటి వాటి గురించి అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు రూపొందించిందన్నారు. నియోజకవర్గాల వారీగా మార్పులు చేయవలసిన పోలింగ్ కేంద్రాలపై చర్చించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏఆర్పీ క్యాంపులో అయోధ్య రాముడి పూజ అక్షింతల కలశం ఊరేగింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



అయోధ్య శ్రీరామమందిరం పట్టాభిషేక మహెూత్సవ అక్షింతలు శోభా యాత్ర వైభవంగా నిర్వహించారు. అయోధ్య శ్రీరాముని పవిత్ర అక్షింతలు ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామానికి చేరుకోగా. స్థానిక శ్రీసీతారాముల ఆలయం నుండి భక్తుల శ్రీరామ నామస్మరణ నడుమ, బాజాభజంత్రీలతో గ్రామంలోకి ఊరేగింపుగా తీసుకొచ్చారు. అక్షింతలను సీతారా మాలయంలో రామాలయంలో భద్రపర్చి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అర్చకుడు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు అక్షింతలను తీసుకెళ్ళి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని విశ్వ హిందూ పరిషత్ సభ్యులు తెలిపారు.

## పార్లమెంట్ లో చోటు చేసుకున్న పొగబాంబు ఘటనపై సమగ్ర చర్చ జరగాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



పార్లమెంట్ నుంచి 141మంది ఎంపిలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని సిపిఐ యంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పుట్ట వరదయ్య అన్నారు. ఈ మేరకు బోధన్ పట్టణంలో శుక్రవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల పార్లమెంట్ లో చోటు చేసుకున్న పోగ బాంబు ఘటన పై సమగ్ర చర్చ జరగాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, దేశ భద్రతను కాపాడాలని ప్రతి పక్షాలు కోరుతుంటే సమాధానం ఇవ్వకుండా ప్రతి పక్షాల గోంతు నోక్కే చర్యలు చేపట్టాడాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎండగడుతున్న, నిలదీస్తున్న 141మంది ఎంపిలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమన్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పార్లమెంట్ లో నిరంకుశంగా బిజెపి వ్యవహరించడాన్ని త్రీవంగా వ్యతిరేకిస్తూ, నియంతృత్వ చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎడపల్లి మండలంలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఎడపల్లి మండలంలోని పలు పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో శ్రీనివాస రామానుజన్ ఒకరని,శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు,అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడన్నారు. శ్రీనివాస రామానుజం గొప్పతనాన్ని, ఆయన మేథస్సు గురించి వివరించారు. విద్యార్థులు ఆయన ఆశయాల్లో ముందుకు సాగాలని పేర్కొన్నారు.అనంతరం పలు గణిత పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అశోక్ సాగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో గల అశోక్ సాగర్ చెరువులో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.శుక్రవారం అశోక్ సాగర్ చెరువులో తేలివున్న వ్యక్తి మృతదేహాన్ని చూసిన అటుగా వెళుతున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందచే శారు. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడు 55నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని, గుర్తుతెలియని వ్యక్తిగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జాతీయ గణిత దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



శుక్రవారం జిల్లా పరిషత్ పోచంపాడు పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ గారి జయంతి సందర్భంగా గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల చేత వివిధ కార్యక్రమాలు నిర్వహించి పాఠశాల గణిత ఉపాధ్యాయులు భూపతిరావు, సుధాను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శుభ. లలిత. నస్రిన్. నాగజ్యోతి. గురువా. తిరుమల. నవీన్. బాబు. గోపి .జుబేర్ .గారు పాల్గొన్నారు.

## ప్రశ్నించిన ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్..

# బిజెపి ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనం

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు**

**మానాల మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పార్లమెంటులో బిజెపి ప్రభుత్వం అహంకారపూరితంగా, అకారణంగా ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేసినందుకు నిరసనగా ఎఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశ వేణు ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు తాహిర్బిన్ హందన్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ ద్వారా పార్లమెంటులోకి వచ్చిన కొందరు యువకులు పార్లమెంటులో చేసిన దాడిని ప్రశ్నిస్తూ దానికి బాధ్యులు ఎవరో చర్చ జరగాలని ప్రతిపక్ష ఎంపీలు ప్రశ్నిస్తే వారి గొంతుకు నొక్కడనికి, బిజెపి ప్రభుత్వం అహంకారంతో వారిని పార్లమెంట్ నుండి సస్పెండ్ చేసిందని, బిజెపి ప్రభుత్వం ప్రశ్నించిన ప్రతిపక్ష ఎంపీలను పార్లమెంటులో ఉండకుండా చూసి మతపరంగా వారు తెచ్చే బిల్లులను అమలు చేసుకోవడానికి చూస్తుందన్నారు. పార్లమెంటు ఆవరణలో దాడి చేసిన యువకులు ఎందుకు దాడి చేశారో అని తెలుసుకుంటే వారు నిరుద్యోగం పెరుగుతుందని, యువకులకు ఉద్యోగాలు రావడం లేదనే ఆలోచనతో దాడి చేశారని, ఒకవేళ పార్లమెంటులో దాడి పై చర్చ జరిగితే బిజెపి యొక్క పాలన లోపం ప్రజలకు తెలుస్తుందని భయంతో ప్రశ్నించిన ఎంపీలను సస్పెండ్ చేశారని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా వారిని సస్పెండ్ చేయడం అనేది మోడీ నియంతృత్వ పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్‌కు పట్టిన గతే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీకి పడుతుందని, వెంటనే సస్పెండ్ చేసిన ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేసి క్షమాపణలు చెప్పాలని మనాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహెర్ బిన్ హందన్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో జరిగిన ధాడికి బాధ్యులు ఎవరని అడిగినందుకు ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారని, దీనిని ప్రజాస్వామ్య వాదులు యువకులు గమనిస్తు న్నారని, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈ రోజు దేశ వ్యాప్త ధర్నాలు జరుగుతున్నాయని,

ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిం చేవారికి రోజులు దగ్గర పడ్డాయని, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు దేశంలో పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా, నిరుద్యోగానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలను అణచివేయడానికి ఈ సస్పెన్షన్లు జరుగుతున్నాయని, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీని గద్దె దించిన విధంగా వచ్చే ఎన్నికలలో కేంద్రంలో బిజెపిని గద్దె దించాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. అనంతరం కేశ వేణు మాట్లాడుతూ రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, ఇండియా కూటమిని అధికారం లోకి తీసుకురావాలని, అందుకు కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం ఒక నియంతల పరిపాలన సాగిస్తోందని, బీజేపీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే వున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, భక్తవత్సలం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కీ యాదవ్, మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ, ఉష, విజయలక్ష్మి, మఠం రేవతి, రామ్ బూపల్, సంతోష్, కార్పొరేటర్ రోహిత్, వివిధ మండల అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీల ఎంపీలను సస్పెండ్ చేయడం

# అప్రజాస్వామీకచర్య - వామపక్ష పార్టీలు

**దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగైపోయింది**

**ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది**

**సిపిఎం పార్టీ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం లోని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేశారు పార్లమెంటు లో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అని సిపిఎం, సిపిఐ నాయకులు బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పార్లమెంట్లో పొగ బాంబులు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు హాల్లోకి రావడానికి ఎంట్రీ పాసులు ఇచ్చిన ఎంపీ ని సస్పెండ్ చేయాలని ప్రతిపక్ష పార్టీలైన (ఇండియా కూటమి) డిమాండ్ చేస్తే డిమాండ్ చేసిన ఎంపీలను సస్పెండ్ చేసిన దుర్మార్గ చర్యగానే భావించాల్సిన దుస్థితి వచ్చింది వెంటనే పోగబాంబుకు అవకాశం కల్పించిన ఎంపీని వెంటనే సస్పెండ్ చేయాలని లేకుంటే నియంత పాలన చరమగీతం పాడడానికి ప్రజలను చైతన్యం చేస్తామని వామపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగైపోయిందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని, ఒంటెద్దు పోకడలతో దేశానికి చాలా ప్రమాదమని రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ కూకట్పల్లి మండల కార్యదర్శి ఎం శంకర్ సిపిఐ కూకట్పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ సీపీఎం, సీపీఐ నాయకులు కె. కృష్ణ నాయక్,ఎండీ ఇక్బల్ ,ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు జి. కార్తిక్, రాజు,సుగుణ, ధర్మారావు, జోగయ్య, రాము ,తదితరులు పాల్గొన్నారు...

## ప్రజాపాలనకు నిదర్శనం

## ప్రజా వాణి కార్యక్రమం.. జగదీశ్వర్ గౌడ్

**ప్రజావాణి కార్యక్రమానికి భారీగా తరలివస్తున్న ప్రజలు,**

**సత్వరమే సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న అధికారులు..**

**వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహాత్మా జ్యోతిబా పూలే,ప్రజా భవన్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి వర్యులు ఏ.రేవంత్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాల్లో ప్రజావాణి కార్యక్రమం ఒకటని, ప్రతి మంగళ,శుక్రవారాల్లో ప్రజాభవనలో ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల ప్రజలుచ్చి నాయకులకు,అధికారులకు విన్నవించుకుంటున్నారని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ప్రజావాణి కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్యలపై ప్రజావాణి ఇంచార్జ్ కలెక్టర్ శ్రీమతి.హరి చందనకి స్థానిక ప్రజలతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ప్రధానంగా బసవతారకం నగర్,కేశవ్ నగర్ ఇళ్ల పట్టాలు,కనమేట్ భూ సమస్య పరిష్కారం, ఎల్లమ్మబండ బస్తి బస్ సౌకర్యం,చంద్రనాయక్ తండా, కనమేట్ స్మశానవాటిక స్థలం సమస్యలు,రెండు పడక గదుల ఇళ్లు,భూ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ప్రజలు,బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభం...

## పట్టించుకోని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



బోధన్ పట్టణంలోని 16వ వార్డులో హెచ్.డబ్ల్యూ 7/4 నెంబర్ గలా ఓ విద్యుత్ స్తంభం కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. దీంతో అది ఎప్పుడు కూలిపోతుందో తెలియక కాలనీ ప్రజలు క్షణక్షణం భయం గుప్పిట్లో బ్రతుకాల్సివస్తుంది. విద్యుత్ సరఫరా చేసే స్తంభం గట్టిగా గాలొస్తే చాలు కిందపడే అవకాశం ఉందని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందిస్తలేరని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య చిన్నదిగా కనిపించినా ఏదైనా జరగరానిది జరిగితే పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కూలిపోడానికి సిద్ధంగా ఉండి, ప్రమాదకరంగా మారిన కరెంట్ స్తంభాన్ని తొలగించాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలపై గ్రామాల్లో చర్చపెట్టాలి

**బోయినపల్లి వినోద్‌కుమార్**

**హైదరాబాద్,డిసెంబర్22 :** కాంగ్రెస్ అబద్ధపు హామీలపై గ్రామాల్లో చర్చపెట్టాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం మరోపోరాటానికి సిద్ధం కావాలన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఫస్ట్ క్యాబినెట్ మీటింగ్‌లోనే హామీలను నెరవేరుస్తామని తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన విధానాన్ని ఎండగట్టాలన్నారు. అధికారంలోకి వచ్చాక రైతుబంధు, నిరుద్యోగ భృతిపై మాట మార్చారని దుయ్యబట్టారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు.

## 29న ఇందూరు యువత స్వచ్ఛంద

## సేవా సంస్థ 12వ వార్షికోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 12వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 29వ తేదిన నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుగురు సాయిబాబు తెలిపారు. స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో హృదయ స్పందన -2023 పేరిట నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సేవా కార్యక్రమాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుర ప్రముఖులు, నాయకులు హాజరవుతారని తెలిపారు. జిల్లా ప్రజలు, యువకులు, కవులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దారం గంగాధర్, మద్ది గంగాధర్, వాల బాలకిషన్, వినయ్ కుమార్, చందా జగన్ మోహన్, సుమీల శర్మ, సుజాత రెడ్డి, జయదేవ్, మయూర్, చందూ, దినేష్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంలో

## మహిళలలు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

**డిఎస్‌పి ఆధ్వర్యంలో ఎం ఆర్ ఓకు వినతిపత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ధర్మసామాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారాధన్ మహారాజ్ ఆదేశానుసారం మండల డి ఎస్ పి అధ్వర్యములో,ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచితప్రయాణాన్ని ప్రభుత్వం సవరించాలని, మాక్లూర్ ఎం ఆర్ ఓ కు వినతిపత్రం అందించారు. ఈ వినతిపత్రంలో ఉచితప్రయాణం వలన చాలా నష్టాలుయున్నాయని, అనార్థాలు కూడా యున్నాయని డి ఎస్ పి నాయకులు పేర్కొన్నారు. అలాగే తెల్లారేషన్ కలిగిన బీదప్రజలకు వర్తించేవిధంగా, నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళలకు వర్తించకుండా, సవరణచేయాలని, అలాగే అటో కార్మికులు ఉచితప్రయాణం వలన అధికమొత్తంలో నష్టపోతున్నారని,ప్రభుత్వం అటోకార్మికులకు నెలకు 3000 రూపాయల ఆర్థిక సహాయంచేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. మాక్లూర్ఈ ఎం ఆర్ ఓ కు వినతి పత్రం అందించినవారిలో మండల ధర్మసామాజ్ పార్టీ అధ్యక్షులు సరికెల రమేష్ మహారాజ్, సలహాదారులు గంగాధర్ మహారాజ్, నాయకులు శ్రీహరి మహారాజ్, దర్గాల అరుణ్ మహారాజ్, భూమేష్ మహారాజ్, పెద్దన్న మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ కాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

## మంచి నీటి ట్యాంక్ వితరణ..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని సంగం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ కు చెందిన స్ట్రీట్ కాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంచి నీటి ట్యాంక్ ను వితరణ చేశారు. స్ట్రీట్ కాస్ స్వచ్ఛంద సంస్థలో భాగమైన వాటర్ ప్రాజెక్ట్ యూనిట్ కు చెందిన విద్యార్థులు సంగం గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు సరైన నీటి సరఫరా లేక సమస్యలను ఎదుర్కుంటున్నారని త్రాగడానికి, ఇతర అవసరాలకు శుద్ధి చెయ్యని గ్రౌండ్ వాటర్ నే వినియోగిస్తూ అనారోగ్యం పాలైతున్నరని తెలుసుకున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వాటర్ యూనిట్ కి చెందిన విద్యార్థులు సుమారు రూ.28500లతో 100లీటర్ల వాటర్ ప్యూరిఫైర్, మంచినీటి నిలువకు 3లేయర్ల 1000లీటర్స్ వాటర్ ట్యాంకును శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ ఏఎస్ఐ రవీందర్ , సర్పంచ్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ముత్యం రెడ్డి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు అశోక్, యూనిట్ విద్యార్థులు గణేష్, విశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## 5గురు పేకాట రాయుళ్ల అరెస్టు...

**19వేల ఒకవంద రూపాయలు స్వాధీనం...**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ నియోజకవర్గం సాలుర శివారులో 5గురు పేకాట రాయుళ్లను పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్ఐ నాగ్ నాథ్ తెలిపారు. సాలూర మండల కేంద్రం నుండి మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న పొలాల మధ్యలో 20 మంది పేకాట ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందని రూరల్ ఎస్ఐ నాగ్ నాథ్ పేర్కొన్నారు. 5గురు పట్టుబడ్డారని మిగతా వారు తప్పించుకున్నట్లు తెలిపారు. వీరి దగ్గర నుండి 19వేల వంద రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

TIMES OF VARTHA (23-12-23)f_times of varha main (13-2).qxd 12/23/2023 6:52 AM Page 6



## శ్రీ ఏకచక్రేశ్వర శివాలయాన్ని దర్శించుకున్న ఐజి

టైమ్స్ ఆఫ్ వార్త – బోధన్



బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివాలయాన్ని తమిళనాడు ఐజి అభినవు ప్రవీణ్ కుమార్ దర్శించుకున్నారు. శుక్రవారం కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రవీణ్ కుమార్ ను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ పురాతన ఏక చక్రేశ్వరుని ఆలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.

## ముష్టి కుంట్లలో వికసిత భారత సంకల్పయాత్ర ప్రోగ్రాం

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని శుక్రవారం వికసిత భారత సంకల్ప యాత్ర ప్రోగ్రామ్ ముష్టికుంట్ల గ్రామ గ్రామ పంచాయతి రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ పథకములు, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, పక్కా ఇండ్లు, ప్రతి ఇంటికి కుళాయి త్రాగు నీరు, ఇతర పాథకములు పేద ప్రజలకు ఉపయోగించు కొనుటకు వీడియో ద్వారా అవగాహన కల్పించి తెలియ చేయటం జరిగింది. మండలము నందు వివిధ లైన్ డిపార్ట్ మెంట్ లకు చెందిన శాఖల ప్రతినిధులు మెడికల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ అధికారి, ఏపిజిబివి మేనేజర్, సీడీపీఓ ఇతర శాఖల అధికారులు హాజరై వారి శాఖల నుండి ప్రయోజనము పొందు పథకములు, ఇప్పటి వరకు మంజూరు చేసిన వారి వివరములు తెలియ చేసినారు. ఈ కార్యక్రమానికి ఎంపిడివో అశోక్ కుమార్, ఎంపీఓ, వ్యాకరణ సుబ్రహ్మణ్య శాస్త్రి, మెడికల్ శాఖ సిబ్బంది సిహెచ్ శ్రీనివాసరావు, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, వ్యవసాయ శాఖ అధికారి సరిత, సిడిపిఓ , ఏపీజీవీబీ మేనేజర్ సీతారాములు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## పలు సమస్యలపై మల్లు నందిని విక్రమార్కనీ కలిసిన గోవిందాపురం కాంగ్రెస్ నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క ని గోవిందాపురం ఏ గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలో రైల్వే ట్రాక్ నిర్మాణ పనుల వల్ల ధ్వంసం అయిన రోడ్ల పరిస్థితిని, గత 15 రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాని పరిస్థితిని నందిని విక్రమార్క కి వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు బాగం పాపారావు ఎస్సీ సెల్ అధ్యక్షుడు గండమాల రాయప్ప షేక్ రంజాన్ గుండపునేని రాజేంద్ర బాబు మేదరమెట్ల రమణయ్య ఇస్రం భాస్కరరావు తదితరులు ఉన్నారు.

## చిప్స్ ఫౌండేషన్ అనాథాశ్రమంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**అనాథాశ్రమంలో ఈ వేడుకలు జరుపుకోవడం సంతోషకరం..**

**బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.**




టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

కూకట్ పల్లిలో నియోజకవర్గంలోని కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలోని చిప్స్ ఫౌండేషన్ అనాధాశ్రమంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలతో కేక్ కట్ చేయించి నెలకు సరిపడి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. రవిసింగ్ మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు అనాధాశ్రమంలో వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మరొకసారి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్,జగన్, కిషన్, తదితరులు పాల్గొన్నారు....

# అల్యూమిని సేవలను మెచ్చుకున్న గవర్నర్..

**జె ఎన్ టి యూ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర్య రాజన్**

**బ్లడ్ డొనేషన్ క్యాంప్‌లో ప్రోగ్రామర్ ఆఫీసర్ ప్రసన్న సమక్షంలో దాదాపుగా 125 మంది విద్యార్థుల రక్తదానం..**





టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

జెఎన్‌టియూ యూనివర్సిటీ లో ఘనంగా ఆరంభమైన పూర్వ విద్యార్థుల సదస్సును తెలంగాణా గవర్నర్ యూనివర్సిటీ ఛాన్స్ లర్ డాక్టర్ తమిళ సై సౌందర్య రాజన్ ఆరంభించారు. సదస్సు వేదిక పై యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి యూనివర్సిటీ రిజిస్టార్ డాక్టర్ మంజూరు హుసేన్, డైరెక్టర్ డాక్టర్ గోవర్ధన్, అల్యూమిని డైరెక్ట్ డాక్టర్ సురేష్ కుమార్ వేదిక ను అలంకరించారు. ప్రారంభ ఉపన్యాసం చేస్తూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి దేశ విదేశాల్లో లో ఉన్న జెఎన్‌టియూ పూర్వ విద్యార్థులసమాచారం సేకరించి పలు దాఫాలుగా వారిని కలిసి ఓ సారి పూర్వవిద్యార్థులు సదస్సు ఏర్పాటు చేస్తే బాగుంటుంది అన్న ఆలోచన తో ఇలా ఏర్పాటు చేయడం జరిగింది. చాలా కాలంగా అల్యూమిని అసలు మనుగడ లోలేదు తాను బాధ్యత లు చేపట్టిన తరువాత ఓ డైరెక్టర్ ని నియామకము చేసి ఎక్కడ ఎక్కడ ఏ స్థాయి లో జె ఎన్ టి యూ పూర్వ విద్యార్థులు ఉన్నారు అని తెలుసుకుని ఓ సదస్సు కు ప్రణాళికగా ఏర్పాటు చేసి, ఈ సదస్సును ఏర్పాటు చేసాం అన్నారు. మన యూనివర్సిటీ లో చదువు కున్న పూర్వవిద్యార్థులు ఐఏఎస్, లు ఐపీఎస్ లు పలు రకాల ప్రభుత్వ సలహా దారులు ఉన్నారు. అమెరికా, కెనడా, లండన్ ఇంకా అనేక దేశాల్లో ఉన్నత పదవులు పొంది ఉన్నారు. వ్యాపారం రంగలో కూడా పెద్ద వ్యాపారం చేస్తున్న వారు ఉన్నారు. అందరిని ఒకే వేదిక మీద ఓ రెండు రోజుల పాటు కలవడం అందరి కి చాలా సంతోషం అన్నారు. చాలా మంది పూర్వ విద్యార్థులు జెఎన్ టియూ అభివృద్ధి లో పాలు పంచు కున్నారు. ఓ వ్యాపారి కోటి రూపాయలు విరాళం ఇవ్వగా మరొకరు హాస్టల్‌ను పునర్నిర్మాణంకు 60లక్షలు ఇచ్చారు. కొందరు దాతలు కంప్యూటర్స్ ఇచ్చారు. కొందరు ఈ.క్లాస్ రూమ్ ఏర్పాటు కు ఆర్థికంగా సహాయం చేశారు. మెకానికల్ లో సెమినార్ హాల్ కు ఒకరు ముందుకు రావడం ఎంతో సంతోషం అన్నారు. అదే విధముగా ఈ కార్యక్రమంలో భాగముగా క్యాంపస్ లోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను లైబర్టీ అసోసియేషన్ వారి సహాయం తో ప్రోగ్రామర్ ఆఫీసర్ ప్రసన్న, సైదా నాయక్ నిర్వహించారు. దాదాపుగా 125 మంది విద్యార్థులు రక్తదానం చేశారు..

## క్రీడలు శరీరానికి వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:



క్రీడలు శరీరానికి మంచి వ్యాయామంతో పాటు మనసుకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మహబూబ్నగర్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ. వెంకటనారాయణ రెడ్డి, హయత్ నగర్ మండలం మాజీ ఎంపీపీ మల్ రెడ్డి రామ్ రెడ్డి అన్నారు. మంచాల మండలం ఆగపల్లి సిరి వ్యాలీ రిసార్ట్స్ లో రంగారెడ్డి జిల్లా ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఏ.వెంకటనారాయణ రెడ్డి,మాజీ ఎంపీపీ మల్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూనే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.

## అయోధ్యలో శరవేగంగా ఏర్పాట్లు

**ఆహ్వాన పత్రాలు ఉన్నవారికి మాత్రే ప్రవేశం**

**లక్నో,డిసెంబర్22 :** కొత్తగా నిర్మిస్తోన్న రామ మందిర ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. జనవరి 22న జరగబోయే ఈ ప్రతిష్టాపక క్రతువుకు రామ మందిర ట్రస్ట్, ప్రభుత్వ విధుల్లో చెల్లుబాటు అయ్యే ఆహ్వానాలు ఉన్నవారు మాత్రమే అయోధ్యలో ప్రవేశానికి అనుమతి ఎంచనున్నారు. డిసెంబర్ 21న అయోధ్యలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొ న్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. ఇతర వ్యక్తుల ముందస్తు బుకింగ్‌లను రద్దు చేయాలని, ట్రస్ట్ ఆహ్వానించిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక హోటల్ యజమానులను, అయోధ్య అధికారులను ఆదేశించారు. అయోధ్యలో యాత్రికుల వసతి కోసం ట్రస్ట్ ఏర్పాట్లతో పాటు, ధర్మశాల, హోటళ్ళు మొదలైన ప్రదేశాల్లో యాత్రికులు బస చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. జనవరి 22న జరగబోయే ఈ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికలు ఉన్నవారు, ప్రభుత్వ విధుల్లో ఉన్నవారు మాత్రమే అయోధ్య లోపలికి అనుమతి ఉంటుందని తెలిపారు. జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠా వేడుక రోజున కొంతమంది స్థానిక హోటళ్లు, ధర్మశాలలను బుక్ చేసుకున్నట్లు తెలిసిందని, నిర్వహణలో ఎలాంటి సమస్య రాకుండా వారి బుకింగ్ ను రద్దు చేయాలన్నారు. ఎందు కంటే ఆ రోజున భారతదేశం నలుమూలల నుంచి అయోధ్యకు పలువురు అతిథులు రానున్నారని చెప్పారు. దాంతో పాటు అయోధ్య విమానాశ్రయానికి 100 విమానాలు వచ్చే అవకాశం ఉందన్న ఆయన.. వాటి మళ్లింపు కోసం కూడా ఏర్పాట్లు చేయండని ఆయన అధికారులను ఆదేశించారు.

## కూకట్‌పల్లిలో ప్రముఖ ప్రఖ్యాత లులూమాల్‌లో ఒక సరికొత్త

# ఫైర్ స్టోన్ గ్రిల్ బఫే రెస్టారెంట్ ప్రారంభం

**ఓల్కనిక్ స్టోన్ మీద వండటం వల్ల ఆహారంలో కొవ్వు పదార్థాలు తగ్గడంతో పాటు, సహజమైన రుచి అలాగే ఉంటుంది**

**సూర్యదేవర అజయ్, సూర్యదేవర శ్రీలక్ష్మి, గౌతమ్..**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి






హైదరాబాద్ నగరంలోని ఆహారప్రియుల కోసం కూకట్ పల్లి నగరంలో పేరెన్నికగన్న, ప్రముఖ ప్రఖ్యాత లులూమాల్‌లో ఒక సరికొత్త ఫైర్ స్టోన్ గ్రిల్ బఫే రెస్టారెంట్ ప్రారంభమైంది. దిగుమతి చేసుకున్న ఓల్కనిక్ స్టోన్ మీదే ఇందులోని వంటలన్నీ చేయడంతో.. దాని ఫ్లేవర్‌తో కలిసి ఒక సరికొత్త రుచి ఇక్కడి వంటకాలకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఒకేసారి 200 మందికి పైగా ఇక్కడ కూర్చుని ఈ రుచులను ఆస్వాదించవచ్చు. అంతర్జాతీయంగా పేరెన్నికగన్న షెఫ్‌లను తీసుకొచ్చి, అన్నిరకాల ఆహారపదార్థాలను సిద్ధం చేస్తున్నారు. ఇక్కడ ఉన్నవాటిలో 60% మాంసాహార, 40% శాకాహార వంటకాలు ఉంటాయి. ఇక్కడి ఇంటీరియర్ డిజైనింగ్ కూడా ఫైర్ స్టోన్ కాన్సెప్ట్ ఆధారంగా చేయడంతో విభిన్నమైన లుక్ కనిపిస్తుంది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొని, రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంకా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తదితరులు పాల్గొన్నారు. ఓల్కనిక్ స్టోన్ మీద వండటం వల్ల ఆహారంలో కొవ్వు పదార్థాలు తగ్గడంతో పాటు, సహజమైన రుచి యథాతథంగా ఉంటుంది. ఇందులో అజినొమాటో లేదా ఎంఎస్‌జీ లాంటి సాల్ట్‌లను రుచికోసం వాడాల్సిన అవసరం ఉండదు. ఇక్కడి మెనూలో ప్రధానంగా వెల్కం డ్రింక్, సూప్‌లు, సలాడ్‌లు, శాకాహార, మాంసాహార స్టార్టర్లు, మెయిన్ కోర్స్, ఇండియన్ బ్రెడ్స్ అన్నీ ఉంటాయి. మెయిన్ కోర్స్ అయిన తర్వాత డెజర్ట్ వెరైటీలలో మీకు నచ్చినవాటిని ఎంచుకునేందుకు అనేక రకాలుంటాయి.

సూర్యదేవర అజయ్, సూర్యదేవర శ్రీలక్ష్మి, గౌతమ్ ఈ రెస్టారెంటు భాగస్వాములు. రెస్టారెంటు ప్రారంభోత్సవం సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ, “కొండాపూర్‌లో మా మొదటి రెస్టారెంట్ గతంలో ప్రారంభించాం. ఇది రెండోది. కూకట్ పల్లి ప్రాంతంలోనే కాక, నగరంలో కూడా దాదాపు ఎక్కడా 187కు పైగా రకాలు బఫేలో ఉండటం నేను చూడలేదు. క్యాబేజి, యాపిల్ బేస్డ్ సలాడ్ కూడా ఇక్కడే మొదటిసారి ప్రవేశపెడుతున్నాం. దీన్ని ఐదు రకాల విభిన్న సాస్‌లతో తీసుకోవచ్చు. అలాగే గ్రీన్ మింట్, రెడ్ చట్నీలతో తినొచ్చు. కొండాపూర్‌లో పిల్లల పుట్టినరోజులు, ఆడవాళ్ల కిట్టీ పార్టీలతో పాటు.. కార్పొరేట్ సమావేశాల్లోనూ ఇది బాగా ప్రసిద్ధి చెందింది. రాబోయే సంవత్సరంలో హైదరాబాద్ నగరంతో పాటు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో మరికొన్ని బ్రాంచిలు ప్రారంభించాలన్న యోచనలో ఉన్నాం” అని తెలిపారు. రెస్టారెంటులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రుచులను ప్రవేశపెట్టారు. స్పానిష్, ఫ్రెంచ్, మెక్సికన్ లాంటి అనేక రుచులను ఇక్కడ ఆస్వాదించవచ్చు. వాటితో పాటు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలకు చెందిన వివిధ రుచులు కూడా ఇక్కడ అందుబాటులో ఉంటాయి. మాంసాహారంలో కేవలం చికెన్, మటన్ చేపలు ఉంటాయి తప్ప బీఫ్, పోర్క్ లాంటివి ఉండవు. లులూ మాల్‌లోని మూడో అంతస్థులో ఉన్న ఈ రెస్టారెంటు ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు తెరిచి ఉంటుంది.

## గణితం విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతుంది

**శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



అన్ని సబ్జెక్టుల్లో కెల్లా గణితమే మిన్న అని, అందుకే గణితంపై పట్టు సాధించాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థ హయత్ నగర్ కాల్సా బ్రాంచ్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సతీష్ మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులకు రాణి గణితమే అని, గణితంలో ప్రావీణ్యం సంపాదించినచో అది మిగతా సబ్జెక్టులకు దోహదకారిగా ఉంటుంది. కనుక విద్యార్థులు గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. గణితం విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతుందని తద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని కావున గణితం అనగానే విద్యార్థులు ఆందోళన చెంద వలసిన అవసరం లేదన్నారు. సంఖ్యా సిద్ధాంతం అనంత శ్రేణి గణిత విశ్లేషణలో అమోఘమైన కృషిచేసి భారతదేశానికి గుర్తింపు తెచ్చిన శ్రీనివాస రామానుజన్ ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణితంలో ప్రావీణ్యం సంపాదించాలని అన్నారు. ఉదయం లేవగానే సమయం చూసుకోవడంతో మొదలై రాత్రి పడుకోబోయే ముందు వరకు గణితం మనిషి జీవితంలో భాగమైందన్నారు ప్రతి వృత్తిలోను దాని సహాయం లేకుండా మనం బాధ్యతలు నిర్వహించ లేమని, భవిష్యత్తులో విద్యార్థులు ఏ రంగంలోకి వెళ్ళినా గణితం అవసరం తప్పనిసరి అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నో వేస్ట్ లో కాస్ట్ మెటీరియల్ ఉపయోగించి బోధన అభ్యసన ప్రక్రియలతో విద్యార్థులు చేసిన గణిత ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. తాము ఆడుతూ పాడుతూ తయారు చేశామని ఎలాంటి రిస్క్ అనిపించలేదని స్వయంగా చేయడం వలన మాకు మరింత ఉత్సాహం కలిగిందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ రవి, జితేందర్, ఆర్.ఐ. వెంకట్ రెడ్డి, శ్రీ చైతన్య విద్యా సంస్థ ప్రిన్సిపల్ కిరణ్మయి, వైస్ ప్రిన్సిపల్ శ్వేత, డీన్ మోహన్, ఇన్చార్జి ఉమాకాంత్, ఎ.ఒ. శేఖర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు తగినట్లుగా మొక్కలను పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మొక్కల పెంపకాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి నర్సరీని డిఆర్డిఏ పిడి సన్యాసయ్య తో కలిసి బ్యాక్ ఫిల్లింగ్‌ను పరిశీలించారు. అనంతరం నర్సరీ ప్రక్కనే ఉన్న పార్క్ నిర్వహణ తీరును పరిశీలిస్తూ... పార్క్ ను ఆకర్షణీయంగా ఉండేవిధంగా నిర్వహణ తీరు పెంచాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించేలా అందంగా తీర్చిదిద్దాలని, వసతులు ఏర్పాటు చేయాలన్నారు. సందర్శకులు కూర్చునేందుకు బెంచీలు ఏర్పాటు చేయించాలన్నారు. వాకింగ్ ట్రాక్ వినియోగంలో ఉండాలన్నారు. పార్క్, నర్సరీల తీరు మెరుగు పర్చేందుకు అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తాసిల్దార్ భగవాన్ రెడ్డి , ఎంపీఓ హరిప్రసాద్ పంచాయతీ సెక్రెటరీ కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులు

**గడిచిన 24 గంటల్లో 328 కేసులు నమోదు**

**కేరళలో కరోనాతో ఒకరు మృతి**

**న్యూఢిల్లీ,డిసెంబ్22 :** దేశంపై కరోనా పంజా విసురుతోంది. దేశవ్యాప్తంగా కరోనా మళ్లీ విజృంభిస్తోంది. గడిచిన 24 గంటల్లో 328 కేసులు బయటపడ్డాయి. ప్రస్తుతం దేశంలో 2,997 యాక్టివ్ కేసులు ఉన్నాయి. తమిళనాడులో ఒక్కరోజులోనే 15 కేసులు నమోదయ్యాయి. కరోనా మహమ్మారి కారణంగా గురువారం ఒకరు మృతిచెందారు. ఈ మరణం కేరళలో నమోదయ్యింది. దీంతో ఇక రోజు రోజుకూ కేసుల సంఖ్య పెరుగుతోంది. దేశవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 640 కరోనా కేసులు నమోదవగా.. ఒకరు మృతి చెందారు. దేశంలో మొత్తంగా నేటి వరకూ 2997 కరోనా యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజులో కేరళలో 265 కొత్త కోవిడ్ 19 కేసులు నమోదవగా.. ఒకరు మృతి చెందారు. కేరళలో ప్రస్తుతం 2606 కోవిడ్ యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. కేరళ తరువాత కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి ,మహారాష్ట్ర లో ఎక్కువగా యాక్టివ్ కేసులు ఉన్నాయి. తెలంగాణలో 5 కొత్త కోవిడ్ కేసులు, ఏపీలో 3 కోవిడ్ కేసులు నమోదు, తమిళనాడు 15, కర్ణాటకలో13 కొత్త కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం తెలంగాణలో 19 యాక్టివ్ కేసులు, ఏపీలో 4 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. జెఎన్.1 కొత్త వేరియంట్ నేపథ్యంలో రాష్ట్రాలను కేంద్రం అప్రమత్తం చేసింది.

## ప్రాగ్ వర్సిటీలో దుండగుడి కాల్పులు

**ఘటనలో 11మంది దుర్మరణం**

**న్యూఢిల్లీ,డిసెంబర్22 :** చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రాగ్‌లోని ఓ యూనివర్సిటీలో గురువారం కాల్పుల కలకలం రేగింది. ఓ ముష్కరుడు జరిపిన కాల్పుల్లో 11 మంది చనిపోయారు. మరో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారని అక్కడి పోలీసులు తెలిపారు. కాల్పులు జరిపిన దుండగుడిని ఆ తర్వాత పోలీసులు కాల్చి చంపారు. కాల్పులు జరిపిన వ్యక్తిని అంతమొందించినట్లు చెక్ పోలీసులు చెప్పారు. ఘటనా స్థలంలోని బిల్డింగ్ ను మొత్తం ఖాళీ చేయించారు. విషయం తెలియగానే పెద్ద సంఖ్యలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చుట్టుపక్కల ఉన్న వీధుల్లో ఉంటున్న వారిని కూడా ఖాళీ చేయించారు. ప్రధాన పర్యాటక కేంద్రాల్లో ఒకటైన చార్లెస్ యూనివర్సిటీకి చెందిన ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్ భవనంలో ఈ కాల్పుల ఘటన జరిగినట్లుగా తెలుస్తోంది.

## భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్

# అవిశ్వాస తీర్మానం తేదీని ప్రకటించాలి

**భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ల డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



భువనగిరి బిఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటూ గతంలో 19 మంది పార్టీలకు చెందిన కౌన్సిలర్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నామని, అట్టి దరఖాస్తు పరిగణలోకి తీసుకొని అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని భువనగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ లో నిర్వహించ బడిన సాధారణ పాలకవర్గం సమావేదానికి టిఆర్ఎస్ పార్టీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లుగా ఎన్నుకున్న కౌన్సిలర్లే సమావేశానికి హాజరు కాక అసమ్మతిని వ్యక్తపరిచారని వివరించారు.

సొంత పార్టీ కౌన్సిలర్ల విశ్వాసం కోల్పోయిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు అవిశ్వాస తీర్మానం ఎదుర్కోనక ముందే తమ తమ పదవులకు రాజీనామా చేసి ముందాగా వ్యవహరించాలని వారు కోరారు. లేనియెడల మెజార్టీ సభ్యుల సంతకాలతో జిల్లా కలెక్టర్కు అవి శ్వాస తీర్మానం ప్రవేశ పెట్టమని కోరిన ఆలేఖకు అనుసరించి జిల్లా కలెక్టర్ మున్సిపల్ అవిశ్వాస తీర్మానానికి తేదీని వెంటనే ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు హాంకారపూరితంగా సొంత పార్టీ కౌన్సిలర్లను ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లను అవమాన పరుస్తూ, నిర్లక్ష్య ధోరణితో వ్యవహ రించిన వారి తీరును ఈరోజు జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశానికి సొంత పార్టీ కౌన్సిలర్లు గైర్హాజర్ కావడం నిదర్శనం అని అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాయకుండా అవిశ్వాస సమావేశ తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిల ర్లు తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పచ్చల హేమలత జగన్మోహన్, వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్, కైరం కొండ వెంకటేష్, ఈరపాక నరసింహ, పడిగెల రేణుక ప్రదీప్ నజీమా సలావుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె జహంగీర్ కూర వెంకటేష్ ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం




ప్రజలకు సేవలు అందించడమే నా లక్ష్యం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం ఆయన మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గం రజాకార్ల నుండి నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటి వరకు పోరు బాటలకు నిలుయమని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తుందన్నారు. అంతకుముందు ఆయన వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు ప్రజలకు కావలసింది విద్య, వైద్యం, విద్యుత్, రోడ్డు నిర్మాణాలు ముఖ్యమని ఈ మౌలిక సదుపాయాల విషయంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రజలకు మనం బాధ్యతాయుతంగా జవాబు దారితనంగా వ్యవహరించాలన్నారు. విద్యారంగ సమస్యలపై ఎంఈఓ బాలు నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు పాఠశాలలో పూర్తిగా సమస్యలు వలయంలో ఉన్నాయని విద్యార్థుల విద్యాభివృద్ధి కృషి చేయాలని ప్రతి పాఠశాలను తనిఖీ చేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డితో మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ రంగం రైతులకు పూర్తిగా వివరించాలని పట్టుగుమ్మలని అందుకు రైతులు నూతన వ్యవసాయ రంగాలపై ఆరుతడి పంటలపై చిరుధాన్యాలు వంటి అవగాహన కల్పించాలన్నారు. రేషన్ బియ్యం సక్రమంగా నిర్మాణం జరిగేలా బియ్యం జీవనధారణ ముఖ్యమని అడ్డదారులు అమ్మకాలు నిర్వహిస్తున్నారని రెవెన్యూ అధికారులు అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యాధికారితో మాట్లాడుతూ మండలంలో ఎన్ని ప్రాథమిక సెంటర్లు ఉన్నాయని ఖాళీగా ఎంతమంది సిబ్బంది ఉన్నారని సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవ అందించాలన్నారు అంగన్వాడి సెంటర్లను సక్రమంగా నిర్వాహన చేయాలని సూచించారు. రైతులకు విద్యుత్ ముఖ్యమని విద్యుత్ సమస్యలు తలతకుండా చూడాలని సూచించారు మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ నీటి సమస్యలు ఎక్కడ తలెత్తకుండా అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ అధికారులు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అధికారి వారికున్న సమస్యలను తెలియజేయాలని దానికున్న దానికి అనుగుణంగా ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. పిఎసిఎస్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మకం సక్రమంగా జరగలేదని యాసంగి పంటలకు రైతులకు ఎక్కడ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండల జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ పిఏసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి. జిల్లా పిడి కిరణ్ కుమార్ జె శ్రీనివాసులు మండల ఎంపీడీవో ఉమేష్ వివిధ శాఖలు చెందినడీఈలు ఏఈలు ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు

**ఎమ్మెల్యేను సన్మానించిన వివిధ శాఖల అధికారులు**

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు స్థానిక సిబ్బంది పుష్పగుచ్చమును అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తి ఎమ్మెల్యేగా మందుల సామేలు గెలిచి తొలిసారి మండలానికి వచ్చిన సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు, అనిరెడ్డి రాజేందర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం, దాసరి సోమయ్య , కొర్రపిడత అవిలయ్య, స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



పార్లమెంటు ఎన్నికలకు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ 16వ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల కు కావాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల కొరకు నియోజకవర్గం వారీగా కావలసిన గదులు, వసతులను అధికారులతో కలిసి పరిశీలించారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 101-డోర్నకల్, 102-మహబూబాబాద్, 103- నర్సంపేట, 109- ములుగు, 110- పినపాక,111-ఇల్లందు, 119-భద్రాచలం కలిపి మొత్తంగా 7 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయన్నారు. ఒక్కొక్క నియోజకవర్గముకు సంబంధించి కౌంటింగ్ కొరకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ అలివేలు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, టి.ఎస్.ఈ.డబ్ల్యు. ఐ.డి.సి. ఇంజనీర్ అరుణ్ కుమార్, ఆర్.ఐ.కృష్ణ ప్రసాద్, ఎలక్షన్ విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మా గురించి మాట్లాడే అర్హత బాబుకు లేదు

**మంత్రి నాగార్జున తీవ్ర విమర్శలు**

**కర్నూలు,డిసెంబర్22 :** తమ గురించే మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని, టీడీపీ అధినేత చంద్రబాబుపై మంత్రి మేరుగు నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు ఎన్నికలు వస్తున్నాయని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ఓ గజదొంగ అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. మంత్రి మేరుగు నాగార్జున శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుకు మతిస్థిమితం లేదని మేము ఎప్పటి నుంచో చెబుతున్నాం. ఇతరులు ఆస్తులు కాజేస్తున్నామని మాపై ఆరోపణలు చేశారు. మా గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు. ఇతరుల ఆస్తుల కోసం వెంపర్లాడింది చంద్రబాబు, టీడీపీ నాయకులు మాత్రమేనని అన్నారు. రాజకీయంగా తమ మనుగడ కోసం చంద్రబాబు మాట్లాడుతున్నారు.

## మహిళ మరణానికి కారకులైన భర్త అత్తలకు జైలుశిక్ష

**భర్తకు10, అత్తకు7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షల**

**న్యాయస్థానానికి, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**

**పర్వతగిరి ఎసిపి మహేందర్, పోలీసులను అభినందించిన సీపీ అంబర్ కిషోర్ ఝా**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

చిత్రహింసలు పెట్టి, భార్య చావుకు కారణమైన భర్తకు, అత్తకు వరంగల్ రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి సత్యేంద్ర జరిమానాలతో పాటు జైలు శిక్ష విధిస్తున్నట్టు శుక్రవారం తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళ్ళితే వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఎనుగల్లు గ్రామానికి చెందిన నల్లపు భిక్షపతి కూతురు అంజలి(23)ని, ఆమెను తగిన కట్న కానుకలు ఇచ్చి హన్మకొండ మండలము, అరేపల్లీ గ్రామానికి చెందిన సంగెం నరేష్ కు ఇచ్చి వివాహం చేసినారు. వివాహం అయిన తరువాత కొన్ని రోజులకు భర్త సంగెం నరేష్, అత్త విజయలు అదనపు కట్నం తీసుకురావాలని చిత్రహింసలు పెట్టినారు. అట్టి బాధలను భరించలేక అంజలి పురుగుల మందు త్రాగి చనిపోయింది. దీనిపై పర్వతగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారి అయిన మామునూరు ఎసిపి మహెందర్ విచారణ చేసి, ఛార్జ్ షీట్ ను ఫైల్ చేశారు. అనంతరం కోర్టులో బాధితుల వాంగ్మూలం పరిశీలించి, వరంగల్ రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి అయిన సత్యేంద్ర కోర్టులో బాధితుల వాంగ్మూలాలను పరిచిలించి, ఈ అంజలి భర్త (నేరస్తుడు) అయిన సంగెం నరేష్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2, 10,000 /- వేల రూపాయల జరిమానా విధించారు. అంజలి అత్త ( నేరస్తురాలు) విజయకు 07సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25,000/- వేలరూపాయల జరిమానా విధించారు. కేసు దర్యాప్తు చేసి, నిందితులకు శిక్ష పడే విధంగా చార్జిషీట్ వేసి, న్యాయ స్థానంలో వాదనలను వినిపించిన మహీందర్ ను వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. కోర్టు కానిస్టేబుల్ మోహన్ ను, హెూంగార్డు సదయ్యను కూడా అభినందిచారు. అంతే కాకుండా కోర్టులో వాదనలను వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.సత్యనారాయణను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. తన కూతురును అదనపు కట్నం కోసం వేదించి, మరణానికి కారకులైన భర్త, అత్తలకు శిక్ష వేసినా న్యాయస్థానం జడ్జ్ కి, పోలీస్ లకు భిక్షపతి కృతజ్ఞతలు తెలిపినారు.

## 24న కలెక్టర్లతో సీఎం కీలక సమావేశం

(మొదటి పేజీ తరువాయి)..

ప్రజా వాణిని ఏయే వారాల్లో నిర్వహించాలనే దానిపై కలెక్టర్ల సదస్సులో నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యంగా గృహలక్ష్మి పథకాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు ఉండి ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పేరుతో రూ.5లక్షల ఆర్థికసాయం చేసే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇళ్ల స్థలాల గుర్తింపు, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నిధుల పంపిణీ కోసం మార్గదర్శకాల ఖరారుపై నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-12-2023
8

# కొత్త ప్లేయర్‌కు తన మెడల్‌ను ఇచ్చేశాడు



దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌లో బ్యాటింగ్ పరంగా పెద్దగా ఆకట్టుకోలేదు కేఎల్ రాహుల్. అయితే వికెట్ కీపర్‌గా మాత్రం అదరగొడుతున్నాడు. తాజాగా జరిగిన సిరీస్ డిసైడర్ మూడో వన్డేలో సైతం రాహుల్ అద్భుతమైన మూడు క్యాచ్‌లను అందుకున్నాడు. దీంతో రాహుల్‌కు ఇంపాక్ట్ ఫీల్డర్ అవార్డు వరించింది. అయితే రాహుల్ ఇక్కడే తన గొప్ప మనసును చాటుకున్నాడు. ఇదే మ్యాచ్‌లో అద్భుతమైన క్యాచ్ అందుకున్న కొత్త ప్లేయర్ సాయి సుదర్శన్‌కు తన మెడల్‌ను ఇచ్చేశాడు రాహుల్. దీంతో డ్రెస్సింగ్ రూమ్‌లో సహచర క్రికెటర్లు, స్టాఫ్ ఇతరులు చప్పట్లు కొడుతూ రాహుల్‌ను అభినందించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో సుదర్శన్ సూపర్ క్యాచ్ అందుకున్నాడు. అవేష్ ఖాన్ బౌలింగ్‌లో దక్షిణాఫ్రికా డాషింగ్ ప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్ ఇచ్చిన బంతిని గాల్లోకి డైవ్ చేస్తూ అద్భుతంగా అందుకున్నాడు. మ్యాచ్‌ను ఇదే మలుపు తిప్పింది. అందుకే తనకొచ్చిన ఇంపాక్ట్ మెడల్‌ను యువ క్రికెటర్‌కు ఇచ్చి మరింత ప్రోత్సహించాడు. సుదర్శన్ క్యాచ్‌కు సంబంధించిన వీడియో కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. కాగా దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 2-1 ఆధిక్యంతో గెల్చుకుంది. గురువారం (డిసెంబర్ 21) జరిగిన చివరిదైన మూడో వన్డేలో భారత్ 78 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ని 2-1 తేడాతో టీమిండియా కైవసం చేసుకుంది. కెప్టెన్ కేఎల్ రాహుల్ సారథ్యంలోని టీమిండియా ఈ సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించింది. భారత్ తరఫున దక్షిణాఫ్రికాలో వన్డే సిరీస్ గెలిచిన రెండో కెప్టెన్ గా కేఎల్ రాహుల్ నిలిచాడు. అతని కంటే ముందు విరాట్ కోహ్లీ ఈ ఘనత సాధించాడు. 2018లో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లీ నేతృత్వంలోని టీమిండియా 5-1తో దక్షిణాఫ్రికాను ఓడించింది.

ఆ తర్వాత 5 ఏళ్ల తర్వాత ఇప్పుడు 2023లో టీమ్ ఇండియా సిరీస్ కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. ఈ సిరీస్‌కు ముందు, 2022లో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ 0-3 తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోయింది. అప్పుడు కూడా కేఎల్ రాహులే కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే టీమ్ ఇండియా ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయింది. అయితే ఈ ఏడాది మాత్రం రాహుల్ సారథ్యంలోని టీమిండియా దక్షిణిఫ్రికాను సొంతగడ్డపైనే ఓడించింది.

## స్వదేశానికి తిరిగొచ్చిన కోహ్లీ



ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో పర్యటిస్తున్న టీమిండియా ఇప్పటికే ఆతిథ్య జట్టుతో టీ20 , వన్డే సిరీస్‌లను ముగించింది. ఇప్పుడు రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. అయితే ఈ టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందు, ఒక షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. టీమిండియా రన్ మెషిన్ విరాట్ కోహ్లీ హఠాత్తుగా దక్షిణాఫ్రికా నుండి భారతదేశానికి తిరిగి వచ్చాడు. ఇటీవల ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో ముగిసిన పరిమిత ఓవర్ల సిరీస్‌ల నుంచి కింగ్ కోహ్లీకి విశ్రాంతి కల్పించారు. అయితే టెస్టు సిరీస్‌కు మాత్రం జట్టులోకి ఎంపికయ్యాడు. సఫారీలతో టెస్ట్ సిరీస్ కోసం కొన్ని రోజుల క్రితమే అక్కడకు వెళ్లి ప్రాక్టీస్ కూడా ప్రారంభించాడు విరాట్. అయితే సిరీస్ ప్రారంభానికి ముందు విరాట్ కోహ్లీ స్వదేశానికి తిరిగి వచ్చాడు. దీంతో టెస్టు సిరీస్‌కు ముందు జరిగే మూడు రోజుల వార్మప్ మ్యాచ్‌కు కోహ్లీ అందుబాటులో ఉండడం లేదు. అయితే కోహ్లీ రాకకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. మరోవైపు ఫ్యామిలీలో ఎమర్జెన్సీ పరిస్థితుల కారణంగానే విరాట్ స్వదేశానికి తిరిగొచ్చాడని తెలుస్తోంది. ఇందు కోసం భారత్‌కు తిరిగి వచ్చే ముందు, కోహ్లీ బీసీసీఐ అనుమతి తీసుకున్నాడు. అయితే బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం విరాట్ కోహ్లీపై ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని తెలుస్తోంది. విరాట్ కోహ్లీ దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌కు అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది. అయితే మొదటి టెస్ట్ ఆడడం అనుమానమేనంటున్నారు. 3 రోజుల క్రితమే విరాట్ కోహ్లీ ముంబైకి తిరిగొచ్చాడని, శుక్రవారం మళ్లీ దక్షిణాఫ్రికా వెళ్లనున్నాడని అంటున్నారు. అయితే ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా విరాట్ కోహ్లీ భారత్‌కు తిరిగి వచ్చాడంటున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగే టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించనున్నాడు. ఎందుకంటే దక్షిణాఫ్రికాలో కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డు చాలా దారుణంగా ఉంది. కాబట్టి బ్యాటింగ్ విభాగంలో విరాట్‌పై మరింత బాధ్యత ఉంది. విరాట్ దక్షిణాఫ్రికాలో 51 ఓవర్ల సగటుతో 719 పరుగులు చేశాడు, ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. దక్షిణాఫ్రికాలో ఇప్పటి వరకు ఏ టెస్టు సిరీస్‌ను టీమిండియా గెలవలేదు. కాబట్టి విరాట్ కోహ్లీతో పాటు టీమిండియా సమష్టిగా రాణిస్తే ఈసారి భారత్ టెస్టు సిరీస్ కైవసం చేసుకుంటుందని చెప్పొచ్చు. అయితే మరో టీమిండియా ప్లేయర్ రుతురాజ్ గైక్వాడ్ కూడా టెస్ట్ సిరీస్ కు దూరం కావడంతో టీమిండియా అభిమానుల్లో ఆందోళన నెలకొంది.

# మూడో వన్డేలో భారత్ విజయం!



మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన ఆఖరి వన్డేలో భారత్ 78 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలిచింది. 297 పరుగుల లక్ష్య ఛేదనలో సఫారీ జట్టు 45.5 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది. టోని జోర్జి (81బీ 87 బంతుల్లో 6ఐ4, 3ఐ6), ఐడెన్ మార్‌క్రమ్ (36బీ 41 బంతుల్లో 2ఐ4, 1ఐ6) రాణించారు. అర్ష్‌దీప్ సింగ్ (4/30) నాలుగు వికెట్స్ పడగొట్టాడు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1తో పట్టేసింది. సెంచరీ చేసిన సంజూ శాంసన్ (108బీ 114 బంతుల్లో 6ఐ4, 3ఐ6)కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కగా.. అర్ష్‌దీప్‌కు 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' అవార్డు లభించింది. ఈ వన్డేలో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 296 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసిన రజత్ పటీదార్ (22బీ 16 బంతుల్లో 3ఐ4, 1ఐ6) పర్వాలేదనిపించాడు. తొలి రెండు వన్డేల్లో అర్ధ సెంచరీలు చేసిన సాయి సుదర్శన్ (10) ఈ వన్డేలో ఎక్కువసేపు నిలవలేదు. 49/2తో ఇబ్బందుల్లో పడిన భారత జట్టును సంజూ శాంసన్ ఆదుకున్నాడు. సంజూ అడపాదడపా ఫోర్లు కొడుతూ.. స్కోరింగ్ రేటు పడిపోకుండా చూశాడు. ముందుగా లోకేష్ రాహుల్‌తో 52 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన సంజూ.. ఆ తర్వాత తిలక్ వర్మ (52బీ 77 బంతుల్లో 5ఐ4, 1ఐ6) జతగా ఇన్నింగ్స్‌ను మరో దశకు తీసుకెళ్లాడు. ఇక రింకు సింగ్ (38బీ 27 బంతుల్లో 3ఐ4, 2ఐ6)తో కలిసి జోరు కొనసాగించిన శాంసన్.. 110 బంతుల్లో సెంచరీ చేశాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో హెండ్రిక్స్ (3/63), బర్గర్ (2/64) రాణించారు. ఛేదనను దక్షిణాఫ్రికా ధాటిగా మొదలెట్టింది. రెండో వన్డేలో మెరుపు సెంచరీ చేసిన ఓపెనర్ టోని జోర్జి (81) మరోసారి సత్తా చాటాడు. రీజా హెండ్రిక్స్ (19)తో కలిసి తొలి వికెట్‌కు 59 పరుగులు జత చేశాడు. వాండర్ డెసెన్ (2) త్వరగా ఔటైనా.. మూడో వికెట్‌కు మార్‌క్రమ్ (36)తో కలిసి 65 పరుగులు జోడించాడు. 25 ఓవర్లలో 135/2తో పటిష్ట స్థితిలో ఉన్న దక్షిణాఫ్రికా గెలుపు దిశగా సాగింది. అయితే స్వల్ప వ్యవధిలో మార్‌క్రమ్, జోర్జి ఔట్ కావడంతో సఫారీ జట్టు ఇబ్బందుల్లో పడింది. మార్‌క్రమ్‌ను సుందర్.. జోర్జిని అర్ష్‌దీప్ ఔట్ చేశారు. ఆపై అవేశ్ బౌలింగ్‌లో క్లాసెన్ (21) వెనుదిరగడంతో దక్షిణాఫ్రికా కష్టాల్లో పడింది. మిల్లర్ (10)ను ముకేశ్ పెవిలియన్ చేర్చడంతో దక్షిణాఫ్రికా పోరాటానికి తెరపడింది.

## గత రెండు నెలలుగా ఎంతో కష్టపడ్డా



దక్షిణాఫ్రికాతో మూడో వన్డేలో సెంచరీ సాధించినందకు సంతోషంగా ఉందని కేరళ వికెట్ కీపర్ సంజూ శాంసన్ తెలిపాడు. గత రెండు నెలలుగా ఎంతో కష్టపడ్డానని, చివరకు ఫలితం వచ్చినందుకు ఆనందంగా ఉందన్నాడు. భారత జట్టు విజయంలో తన పాత్ర ఉన్నందుకు సంతోషంగా ఉందని సంజూ చెప్పాడు. మూడో వన్డేలో శాంసన్ 114 బంతుల్లో 6 ఫోర్లు, మూడు సిక్సులతో 108 రన్స్ చేశాడు. భారత్ ఇన్నింగ్స్‌లో సంజూ ఆట హైలైట్‌గా నిలిచింది. 2015లో అంతర్జాతీయ క్రికెట్లో అరంగేట్రం చేసిన సంజూకు వన్డేల్లో ఇదే మొదటి సెంచరీ. వన్డేల్లో 2021లో తొలి మ్యాచ్ ఆడాడు. మూడో వన్డేలో సెంచరీ చేసిన సంజూ శాంసన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ూ% 'సెంచరీ సాధించినందకు చాలా సంతోషంగా ఉంది. గత కొన్ని నెలలుగా ఎంతో కష్టపడ్డా. చివరకు మంచి ఫలితం వచ్చినందుకు ఆనందంగా ఉంది. వన్డల్లో వికెట్ మరియు బౌలర్ మైండ్‌సెట్‌ను అర్థం చేసుకోవడానికి కొంత సమయం ఉంటుంది. అగ్రస్థానంలో బ్యాటింగ్ చేయడం వల్ల 10-20 అదనపు డెలివరీలు లభిస్తాయి. కొత్త బంతితో దక్షిణాఫ్రికా బౌలర్లు బాగా బౌలింగ్ చేశారు. కేఎల్ రాహుల్ ఔటైన తర్వాత నేను, తిలక్ వర్మ కుదురుకోవడానికి ప్రయత్నించాం' అని సంజూ చెప్పాడు. 'తిలక్ వర్మ ఆటతో దేశం మొత్తం చాలా గర్వంగా ఉంది. అతని నుండి ఇంకా చాలా ఆశించవచ్చు. సీనియర్లు భారత క్రికెట్ ప్రమాణాలను నెలకొల్పారు. జూనియర్లు దానిని కంటిన్యు చేస్తున్నారు. అయితే ప్రయాణం చేస్తూ 2-3 రోజుల వ్యవధిలోనే మ్యాచ్‌లు ఆడటం చాలా కష్టం. అయినా మేం బాగానే ఆడుతున్నాం' అని సంజూ శాంసన్ చెప్పాడు. టీ20లో అంచనాలను అందుకోలేకపోతున్న సంజూ.. వన్డేల్లో మాత్రం నిలకడ ప్రదర్శిస్తున్నాడు. వన్డేల్లో 13 ఇన్నింగ్స్‌ల్లో 50.25 సగటుతో 402 పరుగులు చేశాడు.

## ఆటను ఆస్వాదించండి..
## అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వండి

ఆటను ఆస్వాదించండి, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికే ప్రయత్నించండని తాను యువ క్రికెటర్లకు చెప్పానని టీమిండియా తాత్కాలిక కెప్టెన్ లోకేష్ రాహుల్ చెప్పాడు. ప్రస్తుత జట్టులో కొందరికి అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన అనుభవం లేకపోయినా.. వందశాతం తమ ప్రదర్శనను ఇవ్వడానికే ప్రయత్నించారన్నాడు. ఐపీఎల్‌లో సంజూ శాంసన్ అద్భుతమైన ఆటగాడు అని రాహుల్ పేర్కొన్నాడు. గురువారం జరిగిన ఆఖరి వన్డేలో భారత్ 78 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలిచింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను రాహుల్ సేన 2-1 తేడాతో సొంతం చేసుకుంది. మ్యాచ్ అనంతరం లోకేష్ రాహుల్ మాట్లాడుతూ 'కుర్రాళ్లతో కలిసి ఆడటం ఎప్పుడూ కూడా చాలా బాగుంటుంది. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ ఓటమి తర్వాత తొలిసారి మైదానంలోకి అడుగు పెట్టా. దక్షిణాఫ్రికాపై వన్డే సిరీస్ గెలవడం ఆనందంగా ఉంది. ప్రస్తుత జట్టులోని ఆటగాళ్లతో ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లు ఆడాను. యువ క్రికెటర్లకు ఒకటే చెపుతున్నా.. మీ ఆటను ఆస్వాదించండి. అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికే ప్రయత్నించండి. మిగతా వాటి గురించి ఆందోళన చెందొద్దు. వన్డే సిరీస్ సందర్భంగా జట్టులో వారి పాత్రను గుర్తు చేశాను' అని తెలిపాడు. 'ప్రస్తుత జట్టులో మంచి ఆటగాళ్లు ఉన్నారు. కొందరికి అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడిన అనుభవం లేకపోయినా.. వందశాతం ప్రదర్శనను ఇవ్వడానికే ప్రయత్నించారు. ఐపీఎల్‌లో సంజూ శాంసన్ అద్భుతమైన ఆటగాడు. కానీ జాతీయ జట్టుకు వచ్చేసరికి.. కొన్ని కారణాల వల్ల టాప్ ఆర్డర్‌లో ఎక్కువగా అవకాశాలు దక్కడం లేదు. ఈరోజు తన సత్తా ఏంటో చూపించాడు. మంచి షాట్లు ఆడుతూ పరుగులు చేశాడు. ఇలాంటి ఇన్నింగ్స్ సంజూ నుంచి ఆశించాం' అని లోకేష్ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఈ వన్డేలో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 296 పరుగులు చేసింది. సంజూ శాంసన్ (108బీ 114 బంతుల్లో 6ఐ4, 3ఐ6) సెంచరీ బాదాడు. ఆపై 97 పరుగుల లక్ష్య ఛేదనలో సఫారీ జట్టు 45.5 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌటైంది.

## రెజ్లింగ్‌కి గుడ్‌బై చెప్పిన సాక్షి మాలిక్

మహిళా రెజ్లర్లపై, మైనర్లపై లైంగిక దాడి చేశాడని మాజీ రెజ్లింగ్ ఫెడరేషర్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కి వ్యతిరేకంగా పలువురు రెజ్లర్లు పెద్ద ఉద్యమమే చేశారు. అతడిని ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రెజ్లింగ్ ఫెడరేషన్ తాజా ఎన్నికల్లో డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌గా బ్రిజ్ శరణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ విజయం సాధించారు. గెలిచిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. మచ్చలేని వ్యక్తి బ్రిజ్ శరణ్ సింగ్ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం జరిగిందని అన్నారు. గురువారం నిర్వహించిన ఎన్నికల్లో ప్రత్యర్థి కామన్వెల్త్ గోల్డ్ మెడల్ విన్నర్, రెజ్లర్ అనితా షియోరాన్‌పై పోటీ సంజయ్ సింగ్ గెలుపొందారు.

47 ఓట్లలో 40 ఓట్లను సంజయ్ సింగ్ సాధించారు. ప్రెసిడెంట్‌తో పాటు సీనియర్ వైస్ ప్రెసిడెంట్, నలుగురు ఉపాధ్యక్షులు, సెక్రటరీ జనరల్, ట్రెజరర్, ఇద్దరు జాయింట్ సెక్రటరీలు, ఐదుగురు రెజ్లింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎన్నికయ్యారు. ఇదిలా ఉంటే సంజయ్ సింగ్ గెలుపుపై మరోసారి బజరంగ్ పూనియా, సాక్షిమాలిక్, వినేష్ ఫోగట్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతేడాది వీరంతా బ్రిజ్ శరణ్‌ని తొలగించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేశారు. ఒలింపిక్ విజేత, ప్రఖ్యాత రెజ్లర్ సాక్షి మాలిక్ తాను రెజ్లింగ్‌ని వదిలిపెడుతున్నట్లు ప్రకటించారు. వీరంతా సంజయ్ సింగ్ గెలుపుపై నిరాశ వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడుతూ కన్నీరు పెట్టుకున్నారు. ఇప్పుడు సంజయ్ సింగ్ ఫెడరేషన్ చీఫ్‌గా ఎణ్నికయ్యారు.. మహిళ రెజ్లర్లు వేధింపులు ఎదుర్కొంటారు అని, దేశంలో న్యాయాన్ని ఎలా కనుగొనాలో తెలియడం లేదని వినేష్ ఫోగట్ అన్నారు. మా రెజ్లింగ్ కెరీర్ అంధకారంలో ఉందని, ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదని చెప్పారు. ఒలింపిక్ కాంస్య పతక విజేత బజరంగ్ పూనియా మాట్లాడుతూ.. ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మాకు ఏ పార్టీతో సంబంధం లేదని, రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, బ్రిజ్ శరణ్ సహాయకుడు అధ్యక్షుడయ్యాడని అన్నారు. రెజ్లింగ్ బాడీకి మహిళా చీఫ్ కావాలని కోరుకున్నామని సాక్షి మాలిక్ అన్నారు. కానీ అలా జరగలేదని, తాను రెజ్లింగ్‌ని విడిచిపెడుతున్నానని, తన షూలను టెబుల్‌పై ఉంచి ప్రకటించారు.

## రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్‌గా సంజయ్‌సింగ్

ఢిల్లీలో రెజ్లింగ్ పాలిటిక్స్ మళ్లీ ఉపందకున్నాయి. రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్‌గా సంజయ్‌సింగ్ ఎన్నికయ్యారు. మాజీ రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌కు సంజయ్ సింగ్ అత్యంత సన్నిహితుడు.. బ్రిజ్‌భూషణ్‌పై తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని , అలాంటి వ్యక్తి కుడిభుజంగా ఉన్న సంజయ్‌సింగ్ ఫెడరేషన్ చీఫ్‌గా ఎన్నిక కావడం తట్టుకోలేకపోతునట్టు మహిళా రెజ్లర్లు ప్రకటించారు. కుస్తీ పోటీలకు ఇక దూరంగా ఉంటానని రెజ్లర్ సాక్షిమాలిక్ ప్రకటించారు. తమ పోరాటం వృధా అయ్యిందని ఆమె కన్నీరుమున్నీరయ్యారు. ఏడాది ప్రారంభంలో అనేక వాయిదాల తర్వాత, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలు న్యూఢిల్లీలో డిసెంబర్ 21న జరిగాయి. ఓటింగ్ జరిగిన కొద్ది సేపటికే కౌంటింగ్ ప్రారంభమైంది. సంజయ్ సింగ్ ప్యానెల్‌కు 40 ఓట్లు రాగా, మరో ప్యానెల్‌కు 7 ఓట్లు వచ్చాయి. రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్‌గా సంజయ్‌సింగ్ ఎన్నికైన తరువాత ఇలా స్పందించారు. " రెజ్లింగ్ కోసం జాతీయ శిబిరాలు నిర్వహించబడతాయి. రాజకీయాలు చేయాలనుకునే రెజ్లర్లు రాజకీయాలు చేయవచ్చు, కుస్తీ చేయాలనుకునే వారు కుస్తీ చేస్తారు" అని పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
22-12-2023



# ఆలయాల్లో ముక్కోటి పర్వదిన శోభ



## బారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్,డిసెంబర్22:** భద్రాచలంలోని రామాలయంతో పాటు అనేక వైష్ణవాలయాలు వైకుంఠ శోభతో అలరారుతున్నాయి. వైకుంఠాన్ని మైమరిపించేలా ఆలయ పరిసరాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. దాదాపుగా అన్ని వైష్ణవాలయాల్లో ఉత్తరద్వార దర్శనం కోసం భక్తులు బారులు తీరుతారు. తిరుమల, భద్రాచలం, యాదాద్రి, ధర్మపురి, తమిళనాడులోని శ్రీరంగనాథ క్షేత్రం ఇలా వైష్ణవ క్షేత్రాల్లో భక్తుల సందడి నెలకొంటుంది. అలాగే నగరంలోని బాలాజీ టెంపుల్, చిక్కడపల్లి వెంకటేశ్వరాలయం, అహోబిల లక్ష్మీనారసింహ దేవాలయం,చిలుకూరు బాలాజీ ఆలయంతో పాటు అనేకాలయాల్లో ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు. భద్రాచల దివ్యక్షేత్రం ముక్కోటి ఏకాదశి మహోత్సవాల వేళ దేదీప్యమానంగా ప్రకాశిస్తోంది. యాదాద్రిలో దివిలో వైకుంఠం భువిపై ప్రత్యక్షమైందా అన్నరీతిలో ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ఏకాదశి మహోత్సవాల నేపథ్యంలో దక్షిణ అయోధ్య కలియుగ వైకుం ఠంగా దర్శనమిస్తోంది. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అధ్యయ నోత్స వాలు ప్రారంభమవగా తొలి పది రోజుల పాటు పగల్‌పత్తు ఉత్సవాలను నిర్వహించారు. ఈ సమయం లో స్వామి వారు దశావతారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. రామాలయంలో జరిగే పూజల్లో ఎక్కువ భాగం తమిళనాడులోని శ్రీరంగం ఆలయం తరహాలో జరుగుతాయి. వైష్ణవ సంప్రదాయంలో పూర్తి నిబద్ధతతో అన్ని లెక్కలను పరిగణలోకి తీసుకుని ముక్కోటి ఏకాదశిని నిర్వహిస్తున్నారు.

# తెలంగాణలో 19 కరోనా ఆక్టివ్ కేసులు

## భూపాలపల్లి మహిళకు కరోనా పాజిటివ్

## టెస్ట్ కోసం పూణె ల్యాబ్‌కు నమూనా

**వరంగల్,డిసెంబ్22 :** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 19 యాక్టివ్ కేసులు ఉన్నాయి. భూపాలపల్లి జిల్లాకు చెందిన గ్యాదరి యాదమ్మ (62) అనే మహిళకు కోవిడ్ - 19 పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందని ఎంజీఎం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ వెల్లడించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొత్త వేరియంట్ జెడ్ఎన్ 1 వేరియంట్ నిర్ధారణ కోసం యాదమ్మ శాంపిల్స్ పుణెకు పంపామన్నారు. ఎంజీఎంలో 50 పడకలు సిద్ధం చేశామన్నారు. ఈ వేరియంట్ చాలా ప్రమాదకరమని తెలుస్తోందని చంద్రశేఖర్ అన్నారు. కోవిడ్ కిట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. డబ్ల్యూహెచ్ఓ సూచనల ప్రకారం అంతా అప్రమత్తంగా ఉన్నామన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని.. ప్రజలు గ్రూపులుగా వెళ్ళవద్దని.. మాస్కులు తప్పకుండా వాడాలని చంద్రశేఖర్ సూచించారు. ఈగా కరోనా కొత్త వేరియెంట్ జేఎన్.1 దేశవ్యాప్తంగా ఆందోళనలు కలిగిస్తోంది. కేరళలో ఇప్పటికే ఒక కేసు నమోదవ్వడంతో జేఎన్.1 వ్యాప్తిపై భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు వాతావరణంలో మార్పు కారణంగా ఫ్లూ, జ్వరం, జలుబు, వాసన లేకపోవడం వంటి లక్షణాలతో జనాలు పెద్ద సంఖ్యలో హాస్పిటల్స్‌కు క్యూ కడుతున్నారు. దీంతో కరోనా కొత్త వేరియెంట్ జేఎన్.1 వేరియంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు అప్రమత్తం చేస్తున్నారు.

# విప్లవోద్యమ నిర్మాణ పార్టీల విలీన మహాసభలను జయప్రదం చేయండి

## సీపీఐ (ఎమ్.ఎల్) ప్రజాపంథా వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:




విప్లవ పార్టీల విలీన మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ (ఎమ్ఎల్) ప్రజాపంథా పార్టీ అధ్వర్యంలో శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని శివనగర్ లో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ... 2024, మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో మూడు విప్లవ పార్టీలు విలీనం కాబోతున్నాయని, విప్లవోద్యమ చరిత్రలో ఇదొక మంచి పరిణామమని అన్నారు. కాబట్టి ఖమ్మంలో యాభై వేల మంది ప్రజలతో జరగబోయే బహిరంగ సభకు విద్యార్థి, యువత, కార్మిక, కర్షక, అన్ని వర్గాల ప్రజలతో పాటు ప్రజాస్వామిక మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సి.పి.ఐ.(ఎం.ఎల్) ప్రజాపంథా, పి.సి.సి. సిపిఐ (ఎం.ఎల్), సిపిఐ (ఎం.ఎల్) రివల్యూషనరి ఇన్షియేటివ్ పార్టీలు విప్లవోద్యమ నిర్మాణంలో ఒకే అవగాహన ఏర్పరచుకొని ఒకే పార్టీగా ఏర్పడబోతున్నాయని, మారిన పరిస్థితులను అంచనావేసి భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు తగ్గట్టుగా సరైన పంథాను రూపొందించుకోబోతున్నాయని అన్నారు. దేశంలో స్వదేశీ విదేశీ సామ్రాజ్యవాద పెట్టుబడి దారుల దోపిడీ పెరిగిపోయిందని, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కుల, మతోన్మాద ఫాసిస్టు నిరంకుశ విధానాల వలన ప్రజల ఐక్యత ప్రజాస్వామిక హక్కులు ప్రమాదంలో పడ్డాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితితుల్లో మూడు విప్లవ పార్టీలు ఒకే తాటిపైకి రావడం, మూడు విప్లవ పార్టీలు కలిసి ఒకే జాతీయ విప్లవ పార్టీగా ఏర్పడటం విప్లవోద్య మంలో ఒక మైలరాయి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, డివిజన్ నాయకులు మైదం పాణి, సాబిరీకానీ మోహన్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, నాయకులు ఉసిల్ల రాజయ్య, కట్కూరి వెంకటయ్య, చంటి, రమేష్, కట్కూరి చిన్న వెంకన్న, లక్ష్మి, వెంకటేష్, రాజు, ధోని, ల్యాదల్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడిగా శ్రీధర్ బాబు ఎన్నిక

**హైదరాబాద్,డిసెంబర్22 :** హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడిగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన ఎగ్జిబిషన్ మేనిజింగ్ కమిటీ సమావేశంలో శ్రీధర్ బాబును ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. కాగా, ప్రతి ఏడాది హైదరాబాద్ మహానగరంలో నాంపల్లిలో నుమాయిష్‌ను ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా దేశం నలుమూలల నుంచి ఈ నుమాయిష్‌కు ప్రజలు తరలివస్తుంటారు. ఈ సారి కూడా జనవరిలోనే నుమాయిష్‌కు రంగం సిద్దమవుతున్నది. తాజాగా నిర్వహకులు స్టాల్స్ ఏర్పాట్లు చేస్తున్నారు.

# యోగనిద్రనుంచి మేల్కోనున్న శ్రీమహావిష్ణువు

- ముక్కోటి రోజు దైవదర్శనం అత్యుత్తమం
- స్వామిని దర్శించుకునేందుకు దేవతల ఆగమనం





**యాదాద్రి,డిసెంబర్22 :** శాంతాకారం భుజగశయనం, పద్మనాభం, సురేశం విశ్వాకారం, గగన సదృశం మేఘవర్ణం శుభాంగం లక్ష్మీకాంతం, కమలనయనం యోగి హృద్యానగమ్యం వందే విష్ణుం, భవభయహరం సర్వలోకైక నాథం!! ఏ మంచిపని ప్రారంభించినా దశమి ఏకాదశులకోసం ఎదురుచూడటం ప్రజలకు అలవాటు. ఏడాది పొడుగునా ఉండే 24 ఏకాదశుల్లో ముక్కోటికి ప్రాధాన్యం ఉంది. శ్రీమహా విష్ణువు యోగనిద్రలో ఉంటారని, నాటినుండి శ్రీహరిభక్తులు కామక్రోధాధులు వర్జించి ప్రయాణాలు చేయకుండా ఒకేచోట ఉండి శ్రీహరిని అర్చిస్తూ వస్తారు. ముక్కోటి ఏకాదశి రోజు శ్రీహరి యోగనిద్ర నుంచి లేస్తారని, ఆయన కోసం దేవతలంతా పరితపించి దర్శనం చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. ఆరోజు 'శ్రీహరి' శేషతల్పం పైనుండి మేల్కొంటారు. ఏకాదశి నాడు స్వామి దర్శనం చేసుకుని రోజంతా ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళన మవుతాయని నమ్మకం. ఈ యోగ నిద్ర అనేది భూమి పై రాత్రి సమయాలు పెరుగుతాయి అన్నదానికి సూచన. తద్వారా ప్రజలలో నిద్రా సమయాలు పెరుగుతాయి. భవిష్యోత్తర పురాణంలో కృష్ణుడు ధర్మరాజుకు ఈ ఏకాదశి మహత్యం వివరించాడని ఉంది. ఏకాదశినాడు ఉపవాస నియమం లోకంలో స్థిరపడింది. ఈ ఏకాదశి ప్రజలలో ఉండే చైతన్యానికి ప్రతీక. ఏకాదశి అంటే పదకొండు. అయిదు జ్ఞానేంద్రియాలు, అయిదు కర్మేంద్రియాలు, మనస్సు కలిపి మొత్తం పదకొండు. వీటిని మనిషి తన అధీనంలోకి తీసుకువచ్చి వాటినన్నటినీ ఒకటిగా చేసి, అప్పుడు దేవునికి నివేదన చేయాలి. దీనివలన మనిషికి సహజంగా అలవడే బద్ధకం దూరమవుతుందని, రోగాలు దరిచేరకుండా ఉంటాయని, ఇంద్రియ నిగ్రహం పెరుగుతుందని ఒక నమ్మకం. విష్ణువు అంటే సర్వవ్యాపి అని అర్థం. అంటే విష్ణువు అనే పదానికి అంతర్లీనంగా సూర్యుడు అని అర్థం అన్నమాట. ఈ నెలలోనే ప్రకృతిలో, పర్యావరణంలో మార్పులు వస్తాయి. తద్వారా మన శరీరానికి జడత్వం వచ్చి, అనేక రోగాలు చుట్టుముడతాయి. ఉపవాసం వల్ల జీర్ణకోశం పరిశుద్ధమై, దేహం నూతనోత్తేజాన్ని సంతరించుకుంటుంది. ఇంద్రియనిగ్రహాన్ని కలిగిస్తుంది. బాహ్య ఉష్ణోగ్రతలకు అనుగుణంగా దేహం మార్పులు చెందుతుంది.

# జంతర్‌మంతర్ వద్ద 'ఇండియా' కూటమి నిరసన

(మొదటిపేజీ తరువాయి)

మరో అంశం. దేశంలోని నిరుద్యోగమే అందుకు కారణం. ఈ నిరుద్యోగం గురించి మీడియా మాట్లాడదు. కానీ రాహుల్ గాంధీ వీడియో రికార్డు చేస్తున్నారని మాత్రం చర్చిస్తుంది' అని రాహుల్ అసహనం వ్యక్తం చేశారు. ఈ భద్రతా వైఫల్యంపై కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన విపక్ష ఎంపీలు సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నుంచి పాఠాలు నేర్చుకున్నామని చెప్పారు కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎంపీ సస్పెన్షన్? విషయమై లోక్?సభ స్పీకర్?, రాజ్యసభ ఛైర్మన్?పై పరోక్ష విమర్శలు గుప్పించారు ఖర్గే. ఎంపీలను రక్షించే బాధ్యతల్లో ఉన్నవారే రాజ్యాంగ విధులను నిర్వర్తించడంలో విఫలమయ్యారని ఆరోపించారు కాంగ్రెస్? అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే. పార్లమెంట్? ఉభయ సభల నుంచి విపక్ష ఎంపీలను సస్పెండ్ చేసిన నేపథ్యంలో స్పీకర్?, రాజ్యసభ ఛైర్మన్?పై ఆయన పరోక్ష విమర్శలు చేశారు. దిల్లీలో గురువారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నుంచి పాఠాలు నేర్చుకున్నామని చెప్పారు. త్వరలో జరగబోయే 2024 సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు. ఫలితాలు ప్రతికూలంగా వచ్చినా, ఓటు షేర్? పెరగడం లాంటివి కొన్ని సానుకూలంగా జరిగాయని తెలిపారు. "ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఎలా ధ్వంసం చేస్తుందో దేశం మొత్తం చూస్తోంది. కీలకమైన బిల్లులను ఎలాంటి చర్చలు లేకుండానే ఆమోదించుకుంటోంది. పార్లమెంట్?ను అధికార పార్టీ వేదికగా మార్చుకునేందుకు కుట్రలు పన్నుతున్నారు. రాజ్యాంగ పదవులు పొందిన వారు కుల, ప్రాంత రాజకీయాలు చేస్తున్నారు. ఇటీవల వచ్చిన అసెంబ్లీ ఫలితాలు నిరాశకు గురిచేశాయి. వాటిని విశ్లేషించుకుంటాం. మళ్లీ అవి జరగకుండా చూసుకుంటాం. లోక్?సభ ఎన్నికలు ఎంతో దూరంలో లేవు. కార్యకర్తలు, నేతలందరూ కార్యాచరణ ప్రారంభించాలి. రాహుల్? గాంధీ మరో విడత భారత్? జోడో యాత్ర తూర్పు నుంచి పశ్చిమానికి చేయాలని అనేక మంది నేతలు కోరారు. దీనిపై అంతిమ నిర్ణయం ఆయన చేతుల్లోనే ఉందని అన్నారు. సీట్ల సర్దుబాటుపై వెంటనే చర్చలు ప్రారంభించాలని విపక్ష




కూటమి ఇండియా నాలుగో సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నామని మల్లిఖార్జున ఖర్గే చెప్పారు. ఇందుకోసం కాంగ్రెస్? ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని వెల్లడించారు. ఈ కమిటీ వివిధ రాష్ట్రాల్లోని పార్టీలను కలిసి సీట్ల సర్దుబాటుపై చర్చిస్తుందని వివరించారు. సార్వత్రిక ఎన్నికల వ్యూహాలు, సీట్ల సర్దుబాటుపై చర్చలోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఇండియా కూటమి పార్టీలతో సీట్ల సర్దుబాటు తదితర విషయాలపై చర్చించేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ దిల్లీలో సమావేశమైంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ప్రధాన కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ముఖ్య నాయకురాలు ప్రియాంక గాంధీ, సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. ఇటీవల వెలువడిన మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌కు నిరాశ ఎదురుకావడం వల్ల అక్కడ తాము కీలక అస్త్రాలుగా భావించి ప్రచారానికి వెళ్లిన అంశాలపై మరోసారి విశ్లేషించుకున్నారు. కుల గణన, అదానీ వ్యవహారం వంటి అంశాలతో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ఎన్నికల బరిలోకి దిగినప్పటికీ అవి అంతగా పనిచేయలేదని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. దీంతో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీని ఢీకొట్టేందుకు కొత్త అజెండాతో కాంగ్రెస్ ముందుకు వెళ్లనుందని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

# డ్రగ్స్ వినయోగంపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి)

కాజేశారని తెలిపారు. ఆర్థిక నేరాలపై 2022లో 292 కేసులు నమోదైతే.. 2023లో స్వల్పం (344)గా పెరిగాయన్నారు పోక్సో కేసులు 12 శాతానికి తగ్గాయన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరో తీవ్రంగా కృషి చేస్తోందని చెప్పారు. సరఫరా చేసే వాళ్లు ఎక్కడ ఉన్నా పట్టుకుంటా మని, డ్రగ్స్‌ను గుర్తించేందుకు స్నిపర్ డాగ్స్‌ను వినియోగిస్తామని తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో తిరిగి పబ్స్ ఓపెన్ చేయించే ప్రసక్తి ఉండదు అని సిపి స్పష్టం చేశారు. న్యూ ఇయర్ రోజు ఎవరైనా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే తగిన చర్యలు తీసుకుంటాని హెచ్చరించారు. రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే ఈవెంట్స్, పబ్ లకు అనుమతి ఉందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 12.30 గంటల నుంచే కష్టమర్లను బయటకి పంపాలన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో ఎక్కడైనా డ్రగ్స్ సేవించినా, సప్లై చేసినట్లు తెలిసినా వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. న్యూ ఇయర్ వేడుకలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెంచుతున్నామన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని సిపి హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలను రాత్రి ఒంటి గంటలోపు ఆపేయాలని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పబ్బులు, బార్లలో డ్రగ్స్ ఉన్నాయని తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్ కమిషనరేట్‌లో నగర వార్షిక నేర నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరో తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు. . సరఫరా చేసేవాళ్లు ఎక్కడ ఉన్నా వెతికిమరి పట్టికుంటామన్నారు. డ్రగ్స్ గుర్తించేందుకు స్నిఫర్ డాగ్స్‌ను వాడతామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు సహా ఈ ఏడాది అన్ని పండుగలు ర్యాలీలను ప్రశాంతంగా నిర్వహించామని హైదరాబాద్ సీపీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కానీ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాలు 2 శాతం పెరిగాయని వెల్లడించారు. ఈ ఏడాది 63 శాతం నేరస్తులకు శిక్షలు పడ్డాయని తెలిపారు. 13 కేసుల్లో 13 మందికి జీవిత ఖైదు పడిందన్నారు. ఇక సైబర్ నేరాలు 11 శాతం పెరిగాయని తెలిపారు. సైబర్ నేరాల కారణంగా గత ఏడాది రూ.82 కోట్ల మోసాలు జరిగితే.. ఈసారి రూ.133 కోట్లను కేటుగాళ్లు కాజేశారని తెలిపారు. పోగొట్టుకున్న సొత్తులో 75 శాతం రికవరీ చేశామని చెప్పారు. వివిధ కేసుల్లో జరిగిన నష్టం విలువ రూ.38 కోట్లు ఉంటుందన్నారు. ఈ ఏడాది 79 హత్యలు, 403 రేప్ కేసులు, 242 కిడ్నాప్ కేసులు, 4909 చీటింగ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు.

# ఆర్టీసీకి పెరిగిన మహిళా ప్రయాణికులు

## ఉచిత ప్రయాణాలతో బస్సులన్నీ కిటకిట

## పలు రూట్లలో బస్సులు లేక అద్దెబస్సులకు ఆఫర్

**హైదరాబాద్,డిసెంబర్22 :** తెలంగాణ ఆర్టీసీపై మహిళల ఉచిత ప్రయాణ ప్రభావం పడింది. మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిలళకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభమైన రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భారీగా ప్రయాణీకులు పెరిగారు. ఈ క్రమంలో పలు రూట్లలో చాలినంత బస్ సర్వీసులు లేక ప్రయాణికుల అనేక ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల నుంచి బస్సులు సరిపోవడం లేదని ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. దీంతో స్పందించిన టీఎస్ఆర్టీసీ.. అద్దె బస్సులు కావాలని ఓ ప్రకటన విడుదల చేసింది. ఆసక్తి ఉన్న వారు బస్సులను అ÷-దదెకు ఇవ్వొచ్చని సూచించింది. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ సబర్బన్, సిటీ మఫిసిల్ బస్సులు కావాలని ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. అసక్తి ఉన్న వారు వెబ్‌సట్ లేదా మొబైల్ నంబర్: 9100998230ను సంప్రదించాలని కోరింది. గ్రేటర్ హైదరాబాద్‌లో నడిపేందుకు అద్దె బస్సుల కోసం దరఖాస్తులను ఆహ్వానించిన టీఎస్ఆర్టీసీ బస్సు నమూనా, కలర్, సీట్లు, తదితర అంశాలతో అద్దె బస్సుల యజమానులు దరఖాస్తు చేసుకోవాలని సూచనలు జారీ చేసింది. కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి పథకం కింద డిసెంబర్ 9వ తేదీన మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. మహాలక్ష్మి-ఉచిత బస్సు పథకానికి అనూహ్య స్పందన లభించిందని.. 11 రోజుల్లో 3 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేసినట్లు ఆర్టీసి ఎండీ సజ్జనార్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక పలు రూట్లలో బస్సులు సరిపోకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడినట్లు సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయ్యాయి.

# ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

(మొదటిపేజీ తరువాయి)

తమ సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు అందజేస్తున్నారు. హోంగార్డులకు సంబధించి 250 మంది తమ సమస్యను ప్రజాభవన్‌లో అధికారులకు విన్న వించుకునేందుకు వచ్చారు. ఈ సందర్భంగా వారు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. 250 మంది హోంగార్డులం ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లు విధులు నిర్వహించిన తర్వాత.. తమకు ఆర్డర్ కాపీ లేదని 2011లో తీసేశారని, 2014లో తెలంగాణ రాష్ట్రం వచ్చాక తమకు న్యాయం చేయాలని తిరగ్గా.. తిరగ్గా 2018లో మమ్మల్ని విధుల్లోకి తీసుకుంటామని మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేరలేదని అన్నారు. గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అందరినీ ఆదుకుంటామని గతంలో మాకు రేవంత్ రెడ్డి, సీతక్క, భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని.. ఇప్పుడు తమను విధుల్లోకి తీసుకుంటారనే నమ్మకంతో ప్రజా వాని కార్యక్రమానికి వచ్చామని హోంగార్డులు చెప్పారు.

# తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

ముఖచిత్రాన్ని వివరించనున్నట్లు చెప్పారు. అప్పులు కాదు.. రాష్ట్రం సృష్టించిన సంపదను ఆవిష్కరిస్తామన్నారు. కాగా బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచింది. పల్లె ప్రగతి నుంచి మొదలుకుంటే టీఎస్ ఐపాస్ వరకు ప్రతి పథకం.. అనేక అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించింది. అనేక అభివృద్ధి పథకాలతో పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయి. అనేక సంక్షేమ పథకాలతో పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు ఎంతో ప్రయోజనం జరిగింది. అంత గొప్పగా ప్రజా పాలన సాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విమర్శలపై వివరణ ఇచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. తొమ్మిదిన్నరేళ్ల పాలనపై స్వేదపత్రం పేరిట పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు బీఆర్ఎస్ సర్వం సిద్ధం చేసింది. శని వారం ఉదయం 11 గంటలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెం టేష న్ ఇవ్వనున్నట్లు ట్విట్టర్ వేదికగా ప్రకటించారు.

# కాకా సేవలు మరువలేనివి

## వర్ధంతి వేడుకల్లో సిఎం నివాళి

**హైదరాబాద్,డిసెంబర్22 :** కాకా 9వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాగ్ లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకా వర్ధంతి సందర్భంగా వారికివే తన నివాళులన్నారు. వివేక్, వినోద్‌లను చూసినపుడు తనకు రామాయణంలో లవకుశలు గుర్తుకొస్తారన్నారు. ఎంత సంపాదించామనేది ముఖ్యం కాదని, సమాజానికి ఎంత పంచామనేది కాకా సామాజిక బాధ్యత విధానమని కొనియాడారు. గత 50 ఏళ్లుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దిన ఘనత కాకా సొంతమన్నారు. దేశ నిర్మాణంలో కాకా తన సామాజిక బాధ్యతను నిర్వర్తించారని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు విద్యనందిస్తున్న ఘనత కాకా కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్ర జల ఆశీర్వాదం, నిరుద్యోగుల పోరాటంవల్లే రాష్ట్ర ం లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కఠో ర దీక్షతో తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066